RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను


తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 137 పేజీలు: 08 శుక్రవారం31అక్టోబర్2025

# ఒక్కో ఎకరాకు రూ.10 వేలు..

## రైతులకు శుభవార్త చెప్పిన రేవంత్ సర్కార్!



ON CROPS AFFECTED DUE TO SEVERE CYCLONIC STORM " MONTHA" AND ACCOMPANYI... OCTOBER,2025 As on 30.10.2025

| No.of Mandals | Paddy | Cotton | Maize | Chilly | Pulses | Groundnut | others/ Horticulture crops | Tot... affe... |
|---|---|---|---|---|---|---|---|---|
| 3 | 4 | 5 | 6 | 8 | 9 | 11 | 14 | |
| 13 | 70700 | 55000 | 3200 | 0 | 0 | 0 | 1300 | 13 |
| 21 | 36893 | 22574 | 0 | 2923 | 10 | 0 | 0 | 6 |
| 16 | 48444 | 7886 | 0 | 0 | 0 | 0 | 0 | 5 |
| 22 | 28055 | 23911 | 0 | 105 | 0 | 0 | 0 | 5 |
| 14 | 33348 | 620 | 750 | 0 | 0 | 0 | 0 | 3 |
| 20 | 10585 | 18647 | 708 | 0 | 945 | 2674 | 0 | 3 |
| 18 | 16617 | 8782 | 65 | 565 | 0 | 0 | 0 | 2 |
| 12 | 18320 | 6445 | 240 | 20 | 0 | 0 | 0 | 2 |
| 15 | 15987 | 7562 | 0 | 0 | 0 | 0 | 0 | 2 |
| 10 | 1583 | 280 | 0 | 0 | 0 | 0 | 0 | 1 |
| 8 | 1179 | 0 | 0 | 0 | 273 | 0 | 0 | 1 |
| 10 | 668 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | [illegible] |
| 179 | 282379 | 151707 | 4963 | 3613 | 1228 | 2674 | 1300 | 44 |



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో 4.5 లక్షల ఎకరాల పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేశారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ రైతులకు భరోసా ఇచ్చారు మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల చొప్పున అందిస్తామన్నారు. పశుసంపద, ఇళ్ళు నష్టపోయినా ఆదుకుంటామని తెలిపారు. అలాగే 80 లక్షల ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తుమ్మల చెప్పారు. మార్కెట్లో తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనాలని ఆదేశించామని.. 11 లక్షల టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# ప్రమాదాల నివారణకు 'నో పార్కింగ్' ప్రచారం

ప్రజా గొంతుక డెస్క్ ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)పై ప్రమాదాలను అరికట్టేందుకు 'ఔటర్‌పై నో పార్కింగ్' అంటూ హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) ప్రచారం చేపట్టింది.ఓఆర్ఆర్‌పై అక్రమంగా పార్క్ చేసిన వాహనాల వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఓఆర్ఆర్‌పై ఒక్క క్షణం ఆగినా అది ప్రాణాంతకమవుతుందని హెచ్చరించారు.



# వన్డే ప్రపంచ కప్ ఫైనల్లో భారత్

ప్రజా గొంతుక డెస్క్ వన్డే వరల్డ్ కప్‌లో భారత జట్టు మూడోసారి ఫైనల్లోకి అడుగు పెట్టింది. అసాధారణ ప్రదర్శనతో ఆస్ట్రేలియాపై ప్రపంచ రికార్డు లక్ష్యాన్ని ఛేదించిన జట్టు ఆఖరి పోరుకు అర్హత సాధించింది. గురువారం జరిగిన రెండో సెమీఫైనల్లో భారత్ 5 వికెట్ల తేడాతో డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియాను ఓడించింది.టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా 49.5 ఓవర్లలో 338 పరుగులకు ఆలౌటైంది.






# సముద్రశక్తిగా భారత్

ప్రజా గొంతుక డెస్క్ "ముంబై అంటే సముద్రానికి చిహ్నం.. చరిత్రగా చూస్తే శివాజీ మహారాజ్ నౌకాదళం నుంచి మొదలైన ఈ నగరం, నేడు భారత వాణిజ్యానికి, పోర్ట్ అభివృద్ధికి హబ్‌గా మారింది" అని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు.అందుకే మేము సంస్కరణల దిశగా అడుగులు వేశాం," అని పేర్కొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపు నల్లేరు మీద నడకే

ప్రజా గొంతుక డెస్క్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడి నుండి బరిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు నల్లేరు మీద నడకేనని ఆయన తేల్చిచెప్పారు. పదేళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని నిరుపేదలు నిర్లక్ష్యానికి గురయ్యారని విమర్శించారు. బి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు ఒక్కటంటే ఒక్క తెల్ల రేషన్ కార్డు మంజూరు చేయలేక పోవడమే ఇందుకు నిదర్శనమన్నారు.



# బీసీలకు రాజ్యాధికారం దక్కడమే నా చివరి కోరిక..



ప్రజా గొంతుక డెస్క్ ఆర్. కృష్ణయ్య తన జీవితాంతం ఉన్న ఆకాంక్షను మరోసారి వెల్లడించారు. బీసీలకు రాజ్యాధికారం దక్కడం తన చివరి కోరిక అని ఆయన స్పష్టం చేశారు. 'బీసీల హక్కుల కోసం నేను జీవితాంతం పోరాడతాను

# మంత్రి వర్గంలోకి తీసుకోకుండా కుట్రలు

ప్రజా గొంతుక డెస్క్ అజారుద్దీన్ హైదరాబాద్ బిడ్డ అని, క్రికెట్ రంగంలో మన కీర్తిపతాకాన్ని రెపరెపలాడిరచిన వ్యక్తి అని పేర్కొన్నారు. దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిన క్రీడాకారుడు.. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచపటంలో నిలబెట్టారు.. ఆయన్ను కేబినెట్‌లోకి తీసుకుంటే ఎవరైనా స్వాగతించాలి కానీ మంత్రివర్గంలోకి తీసుకోవద్దని లేఖ రాయడం దురదృష్టకరం అని అన్నారు. బీఆర్ఎస్‌ను గెలిపించడంలో భాగంగానే బీజేపీ నేతలు లేఖ రాశారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ ఎలాగూ గెలవదు కాబట్టి బలహీన వ్యక్తిని నిలబెట్టిందన్నారు. అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోకుండా గవర్నర్‌పైనా ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఇంతకన్నా దారుణం ఏముంటుందన్నారు. మైనారిటీలకు బీజేపీ వ్యతిరేకమని వేరుగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు.



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శుక్రవారం31అక్టోబర్2025

## రిజిస్ట్రేషన్ పేరుతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఆపకండి.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఉన్న పద్ధతిలోనే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతూ పిడి ఆఫీస్ నందు వినతిపత్రం ఇచ్చిన న్యూడెమోక్రసీపాల్వంచ పట్టణంలోని వనమా కాలనీ,ఇందిర కాలనీ, వెంగళరావు కాలనీ,వికలాంగులకాలనీ,శివనగర్,హమాలి కాలనీ,నెహ్రూ నగర్ మిగతా పట్టణంలోని కాలనీలలో గత రెండు నెలల కిందట ఇందిరమ్మ పట్టాలు ఇచ్చి ఇప్పుడు రిజిస్ట్రేషన్ లేవని ఆపడాన్ని నిరసిస్తూ ఇందిరమ్మ ఇండ్ల పిడి ఆఫీసు నందు నజారయ్యకు వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ తాతల ముత్తాతలు నుండి కాలనీలో నివాసం అంటూ ఇంటి పన్నులు కట్టుకుంటూ కరెంటు బిల్లు చెల్లిస్తూ పంపు బిల్లు చెల్లిస్తూ నివాసం ఉంటున్న మాకు ప్రభుత్వం గుర్తించి ఇందిరమ్మ ఇల్లు పట్టాలు ఇస్తే ఎంతో సంతోషంతో ప్రజలందరూ కూలగొట్టుకొని కిరాయిలు కట్టలేక రెండు రేకులు వేసుకొని నివాసం ఉంటూ ముగ్గులు పోసుకొని ఉన్న రేకుల షెడ్డు కోలగొట్టుకొని ముగ్గురు పోసుకున్నాక ఇప్పుడు ఇది ఏజెన్సీ ప్రాంతం రిజిస్ట్రేషన్లు లేవు అని చెప్పే నేపంతో ఒక్కసారిగా ఇందిరమ్మ ఇల్లా నిర్మాణం ఆపివేయడంతో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులందరూ కన్నీరు మున్నీరై విలపిస్తున్నారని వారి సమస్యకు పరిష్కారం చూపించాలని వారు అన్నారు. ఇందిరమ్మ ఇల్లు పట్టా ఇచ్చేటప్పుడు ఇందిరమ్మ పట్టాలో లేని నిబంధనలు మా ఇల్లులు కూలగొట్టుకున్నాక రోడ్డు మీద పడ్డాక నిబంధనలు గుర్తుకొచ్చాయా అని ఆయన ప్రశ్నించారు.రెక్కాడితే డొక్కాడని రోజువారి కూలీలు వారు అలాంటిది వారు కట్టు బట్టలతో చంటి పిల్లలతో నిరాశ్రయులుగా మిగిలిపోయారని వారు అన్నారు. తక్షణమే పాత పద్ధతిలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ముగ్గులు పోయించిన వాటికి బిల్లులు సాంక్షన్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అనంతరం ఆఫీస్ నందు ఉన్నవారు కలెక్టర్ తో మాట్లాడి ఈ సమస్యకు పరిష్కారం చూపే విధంగా చూస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పట్టణ నాయకులుఎల్.నరేష్,లబ్ధిదారులు కొమరంమల్లేష్,మోటంమహేష్,వెంకట్,సాంసన్, అంజలి, విజయలక్ష్మి, సతీష్, సాగర్, జీవన్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.





## ఉధృతంగా ప్రవహిస్తున్న లో - లెవెల్ బ్రిడ్జి.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 30 అక్టోబర్ 2025.వరంగల్ రూరల్ జిల్లా , చెన్నారావుపేట మండలం పరిధిలోని , చెన్నారావుపేట నుండి నర్సంపేటకు వెళ్తున్న దారిలో, లో లెవెల్ బ్రిడ్జి ఉధృతంగా ప్రవహిస్తుంది. ప్రతి సంవత్సరం వర్షం కురిసినప్పుడు , ఈ మార్గంలో రాకపోకలు , దాదాపు రెండు రోజులుగా రాకపోకలు నిషేధించడం జరుగుతుంది. ప్రభుత్వం చొరవ తీసుకొని, ఈ బ్రిడ్జిని పునర్ నిర్మిస్తే ప్రజలు ఇబ్బంది పడే అవసరం ఉండదు. ప్రభుత్వం దీనిపై దృష్టి సాధిస్తే , సమస్య పరిష్కారం అవుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.






## పాపన్నపేటలో అవినీతి నిర్మూలన పై అవగాహన కార్యక్రమం

ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 30 )సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకునిఅవినీతి నిరోధక వారోత్సవాల భాగంగామండల కేంద్రమైన పాపన్నపేటలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వేద కుమార్ గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది,బ్యాంక్ మేనేజర్ వేదా కుమార్ మాట్లాడుతూ లంచం ఇవ్వడము మరియు తీసుకోవడం తప్పు అని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎక్కడైనా లంచం అడిగినచో ఫిర్యాదు చేయాలని ప్రజలకు వివరించడం జరిగిందిఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ వర్షిని, హాశం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్




తుపాన్‌తో రాష్ట్రవ్యాప్తంగా పంటల నష్టంబీ ఎకరాకు రూ.20,000 పరిహారం, తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- మొంతా తుపాన్ ప్రభావంతో తెలంగాణలోని అనేక జిల్లాల్లో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. వరి, మొక్కజొన్న, పత్తి సహా అనేక రకాల పంటలు నీట మునిగిపోవడంతో రైతులు భారీ నష్టాన్ని చవిచూస్తున్నారని ఆయన తెలిపారు. రైతుల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ పంటలపై శ్రమించిన రైతులకు ఇప్పుడు నష్టం తప్ప మరేమీ మిగల్లేదని బాధ వ్యక్తం చేశారు. “కష్టానికి ఫలితం దక్కకుండా పంటలు నీటమునిగిపోయాయి. పంట కోసం అప్పులు చేసిన రైతులు ఇప్పుడు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ముందుకు వచ్చి రైతన్నలను రక్షించాలి” అని బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ అన్నారు. తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వం కోరారు. నిరుపేద రైతులు కష్టాల్లో ఉన్న ఈ సమయంలో ప్రభుత్వమే ఆదుకోవాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. నష్టపోయిన ప్రతి ఎకరాకు రూ.20,000 పరిహారం అందించాలని, ఇది రైతులకు కొంత ఊరట ఇస్తుందని స్పష్టం చేశారు. అలాగే, వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఎటువంటి షరతులు లేకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు స్వీకరించాలి అని డిమాండ్ చేశారు. పంటల నష్టం అంచనా కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, త్వరితగతిన నివేదిక అందించాలని సూచించారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు సబ్సిడీ ధరలకు అందించాల్సిన అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. రైతుల కుటుంబాలకు అవసరమైన సాయం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. “రైతు బతికితేనే ఈ దేశం బతుకుతుంది. అన్నదాతలను కాపాడటం ప్రభుత్వ బాధ్యత. ఈ క్లిష్ట సమయంలో రైతులకు అండగా నిలిచి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి” అని బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ స్పష్టం చేశారు. మొంతా తుపాన్ వల్ల పలు జిల్లాల్లో గాలివానలు, అకాల వానలు విస్తృత నష్టం కలిగించాయి. ప్రభుత్వం ఈ పరిస్థితిని అత్యవసరంగా పరిగణించి, తగిన ఆర్థిక సాయం ప్రకటించాలని రైతులు కోరుతున్నారు.

## పాపన్నపేట డిసిసిబి మేనేజర్ గా దీపక్ కుమార్



ప్రజాగొంతుక (పాపన్నపేట, అక్టోబర్ 30)పాపన్నపేట డిసిసిబి మేనేజర్ గా బి దీపక్ కుమార్ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన సిర్గాపూర్ నుండి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన మేనేజర్ కిషన్ నారాయణఖేడ్ కు బదిలీపై వెళ్లారు. ఈ మేరకు దీపక్ కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కొత్తగూడ ఎస్ఐ రాజకుమార్.




వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 30 అక్టోబర్ 2025.మహబూబాబాద్ జిల్లా , కొత్తగూడ మండలం కు చెందిన ఎస్సై రాజ్ కుమార్ బాధిత కుటుంబానికి తన వంతు సహాయం అందించారు. కొత్తగూడ మండలం , కిష్టాపురం గ్రామానికి చెందిన భూర్క ప్రశాంత్ ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపిన కొత్తగూడ ఎస్సై రాజ్ కుమార్ . తన వంతు కర్తవ్యం గా రూపాయలు 4000 ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని , శాంతి భద్రతలను కాపాడుతున్నారని, ప్రజలందరికీ చట్టం పట్ల అవగాహన కల్పిస్తున్నారని, మానవత్వమే మతమని, సేవయే ధర్మమని భావిస్తున్నారని పలువురు ప్రశంసిస్తున్నారు.



## ఘనంగా కండక్టర్ దర్శి సైదులు దశదినకర్మ

ప్రజా గొంతుక న్యూస్ మధిర ప్రతినిధి //ఇరుగు పుల్లారావు మధిర మండలం వంగవీడు స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన దర్శి సైదులు ( కండక్టర్) దశ దిన కర్మను అన్నదమ్ములు దర్శి నాగరాజు- శాంతి. నాగేశ్వరావు - స్వాతి. తల్లి దర్శి బుచ్చమ్మ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వెంటనే ప్రారంభించాలి: జిల్లా అధికారి వీర బుచ్చయ్య



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం శనగొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇప్పటివరకు ఇళ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులు తప్పనిసరిగా ఒక వారం రోజులలోపు పనులు ప్రారంభించాలని సూచించారు. ఇప్పటికే ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందున మరింత ఆలస్యం చేయరాదని హెచ్చరించారు. గ్రామాల్లో పరిశుభ్రత, మౌలిక వసతుల అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. అలాగే పంచాయతీ టాక్స్ కలెక్షన్ విషయమై అక్టోబర్ 31వ తేదీ నాటికి 50 శాతం, నవంబర్ నెలాఖరుకు 100 శాతం వసూలు పూర్తి చేయాలని సూచించారు. లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పురోగతిని గ్రామ స్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి. తిరుపతి, ఎం.డి. షబ్బీర్ పాషపంచాయతీ సెక్రటరీ, ఎపిఎం, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## జర్నలిజం విలువలను కాపాడాలి

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు అధికారి వివరణ లేకుండా తప్పుడు వార్తలు రాస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం..మీడియా సమావేశంలో తహసిల్దార్ రాంబాబు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర ప్రాంతంలో పనిచేస్తున్న అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నారని తహసిల్దార్ రాంబాబు తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు అధికారులపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన తెలిపారు.కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియాలో అధికారులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు వార్త రాసేటప్పుడు సంబంధిత అధికారి వివరణ తీసుకోవడం జర్నలిస్టుల ప్రధాన విధి. దీనిని మరిచి అధికారుల వివరణ లేకుండా తప్పుడు కథనాలను సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేస్తున్నారు. అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామని తహసిల్దారు రాంబాబు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఓవర్సీస్ స్కాలర్షిప్ 303 కోట్లు వెంటనే విడుదల చేయండి.తోటమల్ల



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి, మైనారిటీ విద్యార్థుల ఓవర్సీ స్కాలర్షిప్ బకాయిలు 303 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కగారు ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించినందుకు చర్ల మండల కాంగ్రెస్ నాయకులు తోటమల్ల వరప్రసాద్ భట్టి విక్రమార్క గారికి, ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేసారు.2022 నుంచి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మొత్తాన్ని ఒకేసారి క్లియర్ చేయాలని ఆదేశించడం విద్యార్థులపట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి వున్న చిత్తశుద్ధి మరోసారి రుజువయ్యిందనిఆయనతెలిపారు.నిరాశ, నిస్పృహల్లో ఉన్న వేల కుటుంబాల్లో డిప్యూటీ సీఎం ఆదేశాలు ఆనందం నింపింది అని ఆర్థిక స్తోమత లేకపోయినప్పటికీ విదేశాల్లో ఉన్నత చదువులు చదివి, ఉద్యోగాలు సాధించి ఆర్థికంగా ఉన్నత స్థితికి ఎదగాలని ఆలోచనతో వేలాది మంది పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ఓవర్సీస్ స్కాలర్షిప్ పై విదేశాలకు వెళ్లారు అనిగత ప్రభుత్వ కాలం నుంచి ఓవర్సీస్ స్కాలర్షిప్ అందకపోవడంతో విదేశాల్లో ఉన్న విద్యార్థులు, రాష్ట్రంలో ఉన్న తల్లిదండ్రులు మానసికంగా ఇబ్బంది పడుతున్నారు అని తోటమల్ల వరప్రసాద్ తెలిపారు. ఓవైపు ఓవర్సీస్ స్కాలర్షిప్ అందక మరోవైపు అమెరికా, యూకే వంటి దేశంలో కొత్త కొత్త ఆంక్షలతో విద్యార్థులపై మానసిక ఒత్తిడి తీవ్రమైంది. ఆయా దేశాల్లో గతంలో మాదిరిగా చదువుకుంటూ ఉద్యోగాలు చేసుకునే పరిస్థితి లేదు. అక్కడ రోజురోజుకు ఆర్థిక భారం పెరిగిపోతుందిఅని మరోవైపు బ్యాంకుల్లో తీసుకున్న ఎడ్యుకేషన్ లోన్ భారం పెరుగింది అని ఈ పరిస్థితిలన్నిటిని అవగాహన చేసుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ సమస్యను ప్రాధాన్యత అంశంగా భావించి ఓవర్సీస్ స్కాలర్షిప్ మొత్తాన్ని ఒకేసారి క్లియర్ చేయాలని ఆర్థిక శాఖ అధికారులను ఆదేశించడం పట్ల చర్ల కాంగ్రెస్ నాయకులు తోటమల్ల వరప్రసాద్ ధన్యవాదములు తెలియజేసారు. తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న సమయంలో డిప్యూటీ సీఎం ఆదేశాలతో వేలాది కుటుంబాల్లో కొత్త ఆశలు చిగురించాయి. కష్టకాలంలో ప్రభుత్వం ప్రతి విద్యార్థి సుమారు 20 లక్షల ఆర్థిక సహాయం అందించడంతో తమ బిడ్డలు అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని, తమ ఇబ్బందులు తొలగిపోతాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు.



## అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో మతసామర్యం కు అతీతంగా శివాలయంలో ముస్లిం సోదరి అన్న ప్రసాద వితర

ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట / ప్రతి నిధి/ రాజు జమ్మికుంట బొమ్మలగుడి శివాలయంలో అభినందించిన సేవా సమితి సభ్యులు మతాలు వేరయినా దేవుడు ఒక్కడే.. పూజించే విధానం వేరైనా ప్రార్ధన ఒక్కటే.. ఎవరు తిన్నా ఆ అన్నమే.. ఎవరు తాగినా ఆ నీళ్లే.. మంచి మనసు ఉండాలి కానీ.. స్వీకరించే మనస్సులు చాలా ఉన్నాయని నిరూపించిన ఘటన జమ్మికుంట లో చోటు చేసుకుంది. జమ్మికుంట పట్టణంలోని బొమ్మలగుడి శివాలయంలో ముస్లిం కుటుంబానికి చెందిన మహమ్మద్ భాను – ఉస్మాన్ ల కూతురు అస్మా 23 జన్మదినం సందర్భంగా అన్నపూర్ణ సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే అన్నప్రసాద వితరణ 200మందికి చేశారు. ఈ సందర్భంగా భాను మాట్లాడుతూ... తమ కూతురు అస్మా జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం 10మందికి అన్నదానం చేసేదని, అస్మా ప్రస్తుతం ఉన్నత చదువుల కోసం లండన్ లో చదువుతోందని ఆమె కోరిక మేరకు పేదలకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. దేవుడు అందరికీ వివిధ రూపాల్లో దర్శనం ఇస్తారని.. హిందూ ముస్లింలు అనే బేధం మనం ధరించే వేషానికే దుస్తులకు తప్ప.. మనసుకు కాదని.. అందరం ఒక్కటే.. అందరి దేవుడు ఒక్కడేనని.. శివుడు, అల్లా అయిన మనే చేసే పూజని బట్టి సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. కుల మతాలకు అతీతంగా పేద ప్రజలకు భోజనం ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటిన ముస్లిం కుటుంబం ను హాజరైన భక్తులు ఆశీర్వదించారు.. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ చేసిన భాను కుటుంబాన్ని అన్నపూర్ణ సేవా సమితి భక్తులు సభ్యులు భాను ని శాలువతో సత్కరించి, కులమతాలకు అతీతంగా అన్న ప్రసాద వితరణ చేసినందుకు గాను అభినందించారు. అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం చిదురాల నిశాంత్ పుట్టినరోజు సందర్భంగా కృష్ణమూర్తి రాధిక కొమురవెల్లి వేదాన్ష్ పుట్టినరోజు సందర్భంగా స్వాతి – మురళీకృష్ణ, మహమ్మద్ అస్మా పుట్టినరోజు సందర్భంగా భాను – ఉస్మాన్ అన్న ప్రసాద వితరణ చేసినట్లు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు తెలిపారు.

## మొంథాతుఫాన్ కు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి -సిపిఎం



ప్రజా గొంతుక న్యూస్ //ప్రతినిది అద్దంకి నరసింహారావు తల్లాడ మండలంలో పలు ప్రాంతా ల్లో మెంత తుఫానుకు నష్టపోయిన పంటలను పరిశీలించిన సిపిఎం తల్లాడ మండల కమిటీ ఈ సందర్భంగా బాదిత రైతులు తమ బాధలను సిపిఎం నాయకులకు తెలియపరిచారు పార్టీ డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి నష్టాలను ఎదుర్కొని కోటి ఆశలతో ఈ సంవత్సరం వ్యవసాయాన్ని సాగుచేసిన రైతాంగానికి ఈ సంవత్సరం అధిక వర్షాలు కారణంగా చీడపేడలు ఎక్కువయ్యాయని అనేక వ్యయ ప్రయాసలకు తట్టుకొని పండించిన పంట చివరి దశలో వచ్చిన మెంతా తుఫానుకు తుడిచిపెట్టుకుపోయింది అని అన్నారు పత్తి ఎకరానికి మూడు నుంచి నాలుగు క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వస్తుంది క్వింటాకు 4,500 నుండి 5000 వరకు కొనుగోలు జరుగుతుందని పత్తి తీయటానికి అయ్యే కూలి ఖర్చు ఫోను క్వింటాకు 3000 రూపాయల లోపు అంటే ఎకరానికి 10 నుంచి 12000 మాత్రమే వస్తుందని పండించడానికి అయ్యే ఖర్చు 60 వేల వరకు వస్తుంది అని కౌలు రైతులకు అదనంగా ఇంకో 25వేల రూపాయల ఖర్చు వస్తుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఏ రైతుకు ఇప్పటివరకు అందలేదని ఎకరానికి 50 వేలు చొప్పున నష్టం వాటిల్లిందని వరి రైతులు చివరి దశలో గాలి వర్షానికి పంట మొత్తం కిందపడి పూర్తిగా దెబ్బతిన్నదని ఎకరానికి 40 వేల చొప్పున నష్టం జరిగిందని మిరప రైతులు మూడు సంవత్సరాల నుంచి నష్టాల్లో ఉండి అరకొరగా సాగుచేసిన తుఫాను వల్ల ఎకరానికి రెండు లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని ఇతర కంది పెసర మొక్కజొన్న కూరగాయలు దెబ్బతిన్నాయని రైతులకు కోలుకోలేని పరిస్థితుల్లో ఉన్నారని తుఫాను వల్ల నష్టపోయిన రైతులను వ్యవసాయ శాఖ ద్వారా అంచనా వేసి వెంటనే నష్టపరహారం చెల్లించి ఆదుకోవాలని అన్నారు కౌలు రైతులను గుర్తించి భరోసా ఇవ్వాలని లేని పక్షంలో ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందని వెంటనే వారికి భరోసా కల్పించి ధైర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు వచ్చిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేసి వెంటనే వారి ఖాతాల్లో డబ్బు జమ చేయాలని పత్తి కొనుగోళ్లలో తేమశాతాన్ని సడలించి కొనుగోలు చేపట్టి రైతులను ఆదుకునే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పని చేయాలని అన్నారు రైతులు ధైర్యంగా ఐక్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలని రైతులకు నాయకులు భరోసా కల్పించారు పత్తికి ఎకరానికి 50,000 వరికి ఎకరానికి 40000 మిరప రైతులకు ఎకరానికి లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు నల్లమోతు మోహన్ రావు కళ్యాణపు కృష్ణయ్య సత్తెనపల్లి నరేష్ కర్లకంత శ్రీనివాసరావు పులి వెంకట నరసయ్య నాయుడు శ్రీనివాసరావు తూము శ్రీనివాసరావు కళ్యాణపు వీరయ్య దారెల్లి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు



## గ్రామాల్లో నీటి, వీధి దీపాల సమస్యలపై తక్షణ చర్యలు: జిల్లా అధికారి వీర బుచ్చయ్య

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నవంబర్ 3 నుండి 11 వరకు ప్రతి గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. గ్రామాలలో పరిశుభ్రతతో పాటు ప్రజా సౌకర్యాల పరిరక్షణలో అధికారులు, సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అలాగే గ్రామాల్లో మంచినీటి సరఫరా సమస్యలు, వీధి దీపాల థర్డ్ వైర్ సంబంధిత లోపాలను వెంటనే గుర్తించి పరిష్కరించాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడంలో చురుకైన పాత్ర పోషించాలన్నారు. శానిటేషన్ కార్యక్రమాల్లో గ్రామ ప్రజల భాగస్వామ్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ జి. తిరుపతి, ఎంపిఓ ఎం.డి. షబ్బీర్ పాష, పంచాయతీ కార్యదర్శులు, ఈ-పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




## గూడెం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం.. రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్,

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం గూడెం గ్రామలోని ఎస్సీ కాలనీలో గురువారం పౌర హక్కుల దినోత్సవాన్ని రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, జిపిఓ సదయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ,, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అనే లక్ష్యాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీలపై రెండు గ్లాసుల పద్ధతి నిర్మూలన, దేవాలయ ప్రవేశం, అంటరానితనం నివారణ, విందు వినోదాలలో తారతమ్యాల తొలగింపు కోసం ఇలాంటి సమావేశాలు దోహదపడతాయని చెప్పారు. చివరి వారంలో దళితవాడలో ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఎస్సీ ఎస్టీ నిధులు సరైన లబ్ధిదారులకు చేరుతున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించనున్నట్లు తెలిపారు. బాల కార్మికత్వాన్ని అరికట్టాలని సూచిస్తూ, ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.




## ఉచిత క్యాన్సర్ పరీక్ష శిబిరం

ప్రజా గొంతుక అక్టోబర్ 30 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి దమ్మపేట మండలం గండుగులపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ పరీక్షా శిబిరం విజయవంతంగా కొనసాగింది.ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ %ఒ% రీసెర్చ్ సెంటర్ వారు ఏర్పాటు చేయగా ఉదయం 9 గంటల నుండి పరీక్షలు నిర్వహించారు.నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి పురుషులు మహిళలు వృద్ధులు పొగాకు మరియు మద్యం సేవించే వాళ్లు ఉచిత పరీక్షలు చేయించడం జరిగింది.వైద్యులు ప్రజలకు క్యాన్సర్ ఎలా వస్తుంది దాని మొదటి లక్షణాలు ఏమిటి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ ఉచిత శిభిరాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ.అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో ప్రజల ఆరోగ్యాలను కాపాడటమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు.ఆర్థిక సమస్యలు తొలగించడం కోసమే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం నిర్వహించి నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచిన బసవతారకం హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం కార్పొరేటర్లు



ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా బి ఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశానుసారం ఉప్పల్ ప్రజా ప్రతినిధులు కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్ లు మాగంటి సునీత గెలిపించాలని కోరుతూ శ్రీనగర్ కాలనీలో గడపగడప ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ గతంలో కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులే కనిపిస్తున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఒక్క పని కూడా లేదని ప్రజలు తెలియజేస్తున్నారన్నారు. అందుకే మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించగలరని కోరుతున్నామని అన్నారు

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శుక్రవారం31అక్టోబర్2025

# అగమ్య గోచరంగా చిరు వ్యాపారుల బతుకులు...

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర ::కరోనా సమయంలో వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిని కోలుకుంటున్న సమయంలో మెయిన్ రోడ్డుపై బడ్డీ కొట్లు తీసివేయడంతో బడ్డీ కొట్ల యజమానుల నెత్తిపై పిడుగు పడ్డట్లయ్యింది.నాడు బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా చిరు వ్యాపారుల బడ్డీ కొట్లు తొలగించి వాటిని పెట్టుకోవటానికి మున్సిపల్ కార్యాలయం స్థలంలో మార్కింగ్ చేసి సుమారు 60 ప్లాట్లుగా విభజించి బడ్డీ కొట్లకు అనుమతించారు. మెయిన్ రోడ్డు నానుకొని స్థలంలో ఉన్నా కూడా సరియైన విధానం లేక అస్తవ్యస్తమైన చిన్న బాటలతో ఉండటంతో కస్టమర్లను ఆకర్షించలేక చాలామంది బడ్డి కొట్టు యజమానులు చేతులెత్తేసి తమ బడ్డీ కొట్లనుమూసివేశారు.అంతేకాక ఈ ప్రాంతాలు చెట్టు చేమ పెరిగి విషపురుగులకు ఆవాసంగా ఉండటంతో కొంతమంది అటుగా రావడానికి భయపడుతున్నారు. కొంతమంది మాత్రమే బడ్డీ కోట్లు తీసి అరకొర వ్యాపారంతోకాలంవెళ్లబుచ్చుతున్నారు.మధిర మెయిన్ రోడ్ లో మూడు పూవులు ఆరు కాయలుగా ఉన్న చిరు వ్యాపారాల జీవితాలుబడ్డీల తొలగింపుతో తలకిందులై దెబ్బ తినడంతో కొంతమంది మధిర వదిలిపెట్టి వేరే ప్రాంతాలకు వలస పోయి వ్యాపారం చేసుకుంటున్నారు. కొంతమంది వ్యాపారులు బడ్డీ కోట్లు మూసివేసి మరల మెయిన్ రోడ్ లో చిన్న తోపుడు బండ్ల తో వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్నారు.(ఈ కొట్లపై వృద్ధుల జీవనోపాధి అగమ్యగోచరంగా మారింది)ఎన్నికల తర్వాత మధిరకు మహర్దశ వస్తుందన్న సంతోషంతో చిరు వ్యాపారులు ఉన్నారు. మల్లు బట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం కావడంతో చిరు వ్యాపారంలో ఆశలు నెలకొన్నాయి. చిరు వ్యాపారుల కోసం వ్యాపారం సాగే విధంగా బడ్డీ కొట్ల కోసం స్థలాలు కేటాయించి వారి వ్యాపారాలు యదేచ్ఛగా మరియు వారి జీవన విధానానికి అనుకూలంగా ఉండేటట్లు ఏర్పాటు చేస్తే చిరు వ్యాపారుల జీవితాల్లో వెలుగులు నింపినట్లు అవుతుంది.లేకపోతే చాలామంది చిరు వ్యాపారులు వారి వ్యాపారం కోసం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి సరిగా వ్యాపారం లేకపోతే వారి జీవితాల్లో చీకట్లు నెలకొనే ప్రమాదం ఉంది.అంతేకాక కొంతమంది చిరు వ్యాపారులు వేరే ప్రాంతాలకు వలస వెళ్లే అవకాశం ఉంది ఇప్పటికైనా వీరి జీవితాల్లో వెలుగులు నింపటానికి తగు ప్రణాళికలు సిద్ధం చేస్తే బాగుంటుందని ప్రజల కోరారు.



# మెట్ పల్లి పట్టణంలో ఏడేళ్ళ బాలునిపై వీధి కుక్కలు దాడి

జగిత్యాల జిల్లా అక్టోబర్ 30 ప్రజా గొంతుక న్యూస్ మెట్ పల్లి పట్టణంలోని 24వ వార్డు పరిధిలో పాత మార్కెట్ రోడ్ వీధిలో వంగరి జశ్విత్ అనే ఏడేళ్ళ బాలుని పై వీధి కుక్కలు దాడి చేసినట్లు జశ్విత్ తండ్రి వంగరి రాజేష్ తెలిపారు. తమ వీధిలో చాలా రోజులుగా వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తూ, ప్రజలను కరుస్తూ దాడి చేస్తున్నాయన్నారు. గురువారం ఉదయం 9 గంటలకు తమ కుమారుడు జశ్విత్ స్కూల్ కు వెళుతున్న క్రమంలో వీధి కుక్కలు దాడి చేసి కరవడం జరిగిందని, బాలునికి తీవ్ర రక్తస్రావం కావడంతో వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళి చికిత్స చేయించినట్లు తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని పలు వార్డులో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా స్వైరవిహారం చేస్తూ, పిల్లలను, వృద్ధులను దాడి చేస్తూ, కరవడంతో, వీధుల్లో నడవలంటేనే ప్రజలు జంకుతున్నట్లు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి, ఈ వీధి కుక్కల బెడద నుండి తమను కాపాడాలని అందుకు సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# రైతాంగాన్ని ముంచిన "మెంథా" తుఫాన్ ప్రభుత్వం

## తక్షణమే నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ //ప్రతినిది అద్దంకి నరసింహారావు తల్లాడ మండలంలో విరుచుకుపడ్డ ముందా తుఫాన్ రైతాంగాన్ని బిక్కుబిక్కుమనిపించింది. తుఫాన్ కారణంగా వరి, మిర్చి తోటలు, పత్తి పంటలు నేలమట్టమై నాశనం అయినాయి రైతులు తీవ్ర ఆవేదనలో మునిగిపోయారు.ఈ రోజు భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ ఆధ్వర్యంలో తుఫాన్ ప్రభావిత గ్రామాలు బిల్లుపాడు, గోపాలపేట, అన్నారుగూడెం తల్లాడ మల్లారం ప్రాంతాల్లో పర్యటన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చల్లా నాగులు, మాజీ మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు గాద కృష్ణారావు పాల్గొన్నారు.పర్యటన సందర్భంగా నేతలు మాట్లాడుతూ ౹"గత రాత్రి కురిసిన తుఫాన్ వలన రైతుల చేతికొచ్చిన పంట క్షణాల్లోనే నేలకొరిగిపోయింది. రైతులు ఒక్క ఎకరానికి 20 నుండి 25 వేల రూపాయల వరకు ఖర్చు పెట్టి కోతకు సిద్ధంగా ఉన్న పంట కోసం ఎదురుచూస్తుండగా ప్రకృతి విపత్తు వారిని నాశనం చేసింది. వేల ఎకరాల్లో వరి, మిర్చి, పత్తి పంటలు నష్టపోయాయి. రైతులు ప్రస్తుతం దిక్కుతోచని అయోమయ స్థితిలో ఉన్నారు," అన్నారు.భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా డిమాండ్ చేస్తోంది ప్రభుత్వం తక్షణమే క్షేత్ర స్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు ఎకరాకు ?50,000 పరిహారం ప్రకటించాలి. పసల్ బీమా (%ఖీుయిశ్రీ దీఱమెఖ్‌శీయిఱు%)ను సమర్థవంతంగా అమలు చేసి ఉంటే ఈ రోజు రైతులు ఇంత కష్టంలో ఉండరని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని మోసం చేస్తూ పసల్ బీమా పేరుతో కేవలం ప్రకటనలకే పరిమితం అవుతోందని అన్నారు.రైతు ప్రయోజనాలను కాపాడే వరకు కిసాన్ మోర్చా రైతుల వెంట ఉండి పోరాటం చేస్తామని అన్నారుఈ కార్యక్రమంలో బాజపా నాయకులు ఎల్లంకి సుధాకర్, రైతు సోదరులు పొన్నం వెంకటయ్య, రాయపాటి నరసింహారావు, గొర్ల రామిరెడ్డి, రాయల భద్రయ్య, చీకటి వెంకటేశ్వర్లు, ఎల్లంకి నగేష్, తెల్లబోయిన రాము, రేగులగడ్డ జోజి మల్లెడి రామారావు బట్టు జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.






# హాలియా పట్టణంలో బంద్ విజయవంతం

ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు..... కోరే రమేష్నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:30 ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హాలియా పట్టణంలో డిగ్రీ మరియు ఇంటర్ విద్యా సంస్థల బంద్ విజయవంతం చేయడం జరిగింది అనంతరం ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షుడు కోరే రమేష్ మాట్లాడుతూరాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఈరోజు హాలియా పట్టణంలో ఉన్న డిగ్రీ మరియు ఇంటర్మీడియట్ కాలేజీలను బందు చేయడం జరిగిందన్నారు ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్లను ఫీజు రియంబర్స్మెంట్ లను వెంటనే విడుదల చేయాలని స్కాలర్షిప్ల రియంబర్స్మెంట్ ఇవ్వకుండా పేద మధ్యతరగతి విద్యార్థులని విద్యకు దూరం చేసే పరిస్థితి ఉంది అన్నారు ప్రైవేట్ కళాశాలలో కోర్సు అయిపోయిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండ ప్రైవేట్ యజమాన్యం విద్యార్థులను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలకు పూనుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సాగర్ డివిజన్ నాయకులు వర్షిత్, శివ, అరవింద్, నాగరాజు, ప్రవీణ్ అరుణ్ చంటి పాల్గొన్నారు

# తుఫాను తీరులు:

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడు..

పిలిచిన పలకని ప్రకృతి ప్రచండమా
పరుచుకు తిరుగుతున్న ప్రళయం ప్రభావమా
దారులకు పెట్టుకున్న పేరులు పేరుకుపోయాయి
దాచుకోవడానికి నిద్దరవుతున్న నిలయాలు నిండినాయి
బలమైన స్థావరం నేర్పరచుకున్నా బహుదూరమే
శతాబ్దానికి సరిపోయే గుర్తులను మిగిల్చిన కల్లోలమా
ఆకృతిని అంచనా వేయలేని వ్యవస్థలు నిర్వీర్యమా
శబ్ద సవ్వడలను సృష్టించలేని సంగీత కారులకి ఉదాహరణమా
పదాలతో బంధించగల కవులకు కూర్పుల కితాబు
అప్రమత్తానికి అర్థం చలింపజేసిన సంచలనం
అదుపుతప్పి గూడు నేర్పరచుకున్న గోడులకు గగ్గోలు
ఆదమరిసి భీష్మించుకున్న బకాసురులకు భావ్యం
కనికరించు కనిష్ట సంపద కుళాయిల కల్లాలను
తీరాల తాపాలకు తల్లడిల్లుతున్న సంపద సాక్షాలెన్నో
సృష్టించుకునే సరిహద్దులో మిగులను ముంచిన మురిపం
తీరొక్క పేరులతో పరిచయం తీరలేని గుర్తులను మిగులుస్తున్న
తీర్థయాత్రలకు తిరకాసు తలంపులను తరింపజేస్తున్న
పగలు రాత్రి పరమార్థ పరీక్షలను పట్టించుకోవా
ఆరంభపు ముగింపు అర్థాలను ఆలకించవా
దారినడ్డగించిన దీరులకు ఓటమి ఫలితాలేనా
వయ్యారం సిరులకు సినుకుల చెప్పట్లే మేల్కొల్పుల
సహజ వనరుల రాసలీలకు సరియైన ఉత్పన్నమా
సమీక్షల సమావేశాల మూలాలకు మూలమా!

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ





# అంబేద్కర్ సెంటర్ బురదమయం

ప్రజా గొంతుక న్యూస్ //బోనకల్ ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ మండల పరిధిలోగల రాయన్న పేట గ్రామంలోని ఎస్సీ కాలనీలో మోటమర్రి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్ లోని అంబేద్కర్ సెంటర్లో ప్రతినిత్యం నీటితో కూడిన బురద విపరీతంగా ఉండటంతో కాలనీలోని ప్రజలు బయటికి వెళ్లాలన్న చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇందు కారణంగా వాహనదారులు మరియు వాహనాలు స్లిప్పై కింద పడిపోతున్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ దిగువన ఉండటంతో ఎగువున ఉన్నటువంటి పొలాల్లో నీరు బీసీ కాలనీ నుంచి వర్షపు నీరు ఇవే కాకుండా కొంతమంది వ్యక్తులు ఇంకుడు గుంటలు తీయని కారణంగా వారు వాడుకునే వ్యర్థమైన నీరు మిషన్ భగీరథ %శ్రీ% క్యాపుల ద్వారా వచ్చే నీరు ట్యాపులు ఆపివేయని కారణంగా ప్రతినిత్యం కాలనీ మెయిన్ రోడ్డు డ్రైనేజీ ద్వారా అంబేద్కర్ సెంటర్ వరకు నీటి ప్రవాహం ఉంటుంది. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఏ చర్యలు తీసుకోలేదు అని ప్రజలు వాపోతున్నారు. రాయన్నపేట నుండి కలకోట వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు ఊరు చివర బస్సు సెంటర్ వద్ద నిత్యం జలమయం తో చిన్న చెరువును తలపించే విధంగా పెద్ద గొయ్యి ఏర్పడి నీరు ఉండటంతో ప్రజలకు రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. అధికారులు వెంటనే స్పందించి ఈ రోడ్లను మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# నూతన జిల్లాల కమిటీకి నియామక పత్రాలు అందజేత

డా. విజయ్ కుమార్ కురువ మహమ్మదాబాద్ అక్టోబర్ 29 మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం తెలంగాణ మాదాసి కురువ మాదారి కురువ ఈసీ సంక్షేమ సంఘము మాదాసి కురువ మదారి కురువ రాష్ట్ర సంఘం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా జనరల్ బాడీ సమావేశం తెలంగాణ టీఎన్జీవో భవనంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రతి జిల్లా కు కమిటీలు ఏర్పాటు చేసి వారికి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విజయకుమార్ చేతులమీదుగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా మెమో 1268 అమలు విషయంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యాన్ని మరియు ప్రభుత్వం దృష్టిలో ఉన్న మాదాసి /మాదారి కురువల కుల పత్రాల జాప్యము గురించి వివరించి మన జాతి రాజ్యాంగబద్ధంగా ఉద్యమించాలి ,అందరూ ఐక్యమత్యంగా ముందుకు రావాలి అని, పిలుపు ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని వనపర్తి ,జోగులాంబ గద్వాల, నారాయణపేట ,నాగర్ కర్నూల్ మహబూబ్నగర్ ,జిల్లా అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# వర్షాలకునష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి/ రాజు



రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో జిల్లాలో పంటలు నీట మునిగి అనేకమంది రైతులు తీవ్రంగా పోయారని, వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు కోరారు.వరి,పత్తి,మొక్కజొన్న పంటలకు పెట్టుబడులు పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో ఇలాంటి వర్షాలు పడడం బాధాకరమని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం సెంటర్లను ఓపెన్ చేసి చేతులు దులుపుకుందని సంపత్ రావు దుయ్యబట్టాడు. రైతులకు కావలసిన కనీస సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. గతంలో వరి ధాన్యం కొనుగోలు సమయంలో వర్షాలు పడి ధ్యానం మొత్తం తడిసి రైతులు త్రీవ్రంగ నష్టపోయారని, దాన్ని దృష్టిలో ఉంచుకొని ఈసారి కొనుగోలు సెంటర్లకు వరి ధాన్యం తెచ్చిన రైతులకు సరిపడా టార్పాలిన్ లు ఇవ్వవలసి వుండేదని, కానీ ఆ రకంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించకపోవడం దురదృష్టకరమని అన్నారు. ముఖ్యమంత్రికి జూబ్లీహిల్స్ ఎన్నికలపైన ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేకపోవడం బాధాకరమని చురకంటించారు. రెండు రోజులుగా కురిసిన వర్షాలతో రాష్ట్రంలోని రైతులు నష్టపోయి తీవ్ర ఆందోళన చెందుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహారిస్తున్నదని, రైతు ప్రభుత్వం అంటే ఇదేనా అని సంపత్ రావు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి వెంటనే పంట నష్టం పై వ్యవసాయ అధికారులతో సర్వే చేపించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. లేనట్లయితే రైతాంగానికి అండగా బిజెపి ఉద్యమిస్తుందని సంపత్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# మొంథా తుఫాన్ ప్రభావంతో రైతులు అప్రమత్తంగా ఉండాలి : వ్యవసాయ అధికారి భాస్కర్


ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం మొంథా తుఫాన్ ప్రభావం వలన నిన్న కురిసిన భారీ వర్షాలతో మండల వ్యాప్తంగా సాగు చేస్తున్న పంటలకు నష్టం కలగకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు.వరి పంట: పొలం మడిలో నీరు నిల్వ ఉండకుండా తక్షణమే బయటకు పంపించాలని సూచించారు. ఈదురు గాలుల వలన కిందపడిన వరిని కట్టలుగా కట్టి మడిలో గాలి ఆడేలా చూడాలి. కోతకు వచ్చిన పంటలో తెగుళ్ల నివారణకు కార్బెండిజం అనే శిలీంద్ర నాశిని మందును పిచికారి చేయాలని, అదేవిధంగా ప్రాపికోనజోల్ మందు వాడడం వలన వరిలో వచ్చే తెగుళ్లు నివారించడంతో పాటు గింజ రంగు మారకుండా ఉంటుందని తెలిపారు. కోతకు వచ్చిన తడిసిన వరి గింజలపై 5% ఉప్పు ద్రావణం (లీటరు నీటికి 50 గ్రాముల ఉప్పు) పిచికారి చేయడం వలన గింజలు మొలకెత్తకుండా ఉంటాయని వివరించారు. అదనంగా రైతులు కొనుగోలు కేంద్రాలను సందర్శించి, ధాన్యం తేమ శాతం తగ్గిన తరువాతే విక్రయించాలన్నారు.పత్తి పంట: పత్తి పొలాల్లో నిల్వ నీరు తక్షణమే బయటకు పంపాలని సూచించారు. మొక్కలు ఎండలో ఆరిన తరువాత మాత్రమే పత్తిని తీయడం వలన నాణ్యమైన పత్తి లభిస్తుందని చెప్పారు. తడిసిన పరిస్థితుల్లో పత్తి సేకరణ చేస్తే నాణ్యత తగ్గే అవకాశం ఉందని హెచ్చరించారు. మండల వ్యాప్తంగా రైతులు వర్షాల తరువాత పంటల పరిస్థితిని పరిశీలించి, ఏవైనా సమస్యలు గమనించిన వెంటనే సమీప వ్యవసాయ శాఖాధికారులను సంప్రదించాలని భాస్కర్ సూచించారు. రైతులు ప్రభుత్వం సూచించిన విధానాలను అనుసరించడం వలన పంటలను రక్షించుకోవచ్చని ఆయన అన్నారు.





# ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణతప్పదు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- ఉద్యోగికి పదవీ విరమణ తప్పదని కల్వకుర్తి ఆర్టీసీ డిఎం సుహాసిని అన్నారు. గురువారం కల్వకుర్తి ఆర్టీసీ డిపోలో విధులు నిర్వర్తిస్తున్న అచ్చంపేట నియోజకవర్గంలోని గోదల్ గ్రామానికి చెందిన వావిలాల పుల్లారెడ్డి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ పుల్లా రెడ్డి ఆర్టీసీ లాభాల బాటలో నడపడానికి తన వంతుగా ఉద్యోగ ధర్మం పాటించారన్నారు. స్థానికంగా ఉంటూ ఆయా గ్రామాల రవాణా సౌకర్యం కోసం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సుమిత్రమ్మ, బాలచంద్రారెడ్డి, వెంకట్ రెడ్డి ,ప్రవీణ్ రెడ్డి,లావణ్య, పావని, విష్ణువర్ధన్ రెడ్డి , మన్యపు రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, రామ్ చంద్ర రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి లతోపాటు ఆర్టీసీ కార్మికులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన కుండే కుమార్

బిజెపి పార్టీ రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గము పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన.. బూర్గుల రామయ్య కుమారుడు కళ్యాణమాస వేడుకలో.. పాల్గొన్న రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ నూతన వధూవరులను ఆశీర్వదించి.. కుమార్ మాట్లాడుతూ.. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో.. దాంపత్య జీవితం ఆనందంగా కొనసాగాలని పెళ్లి అంటే ఒకరిగా ఉండి ఇద్దరిగా మొదలుకొని పిల్లాపాపలతో.. నిండు నూరేళ్లు వర్ధిల్లాలని నూతన వధువు వరులను ఆశీర్వదించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. బూర్గుల రామయ్య కుటుంబ సభ్యులతో పాటు.. కుమార్ యొక్క అభిమానులు.. పాల్గొనడం జరిగింది

# కొలగాని రాధమ్మ చూపు సజీవం

- నేత్రదానంతో ఇద్దరికి చూపు...- అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు...- నేత్రాలను సేకరించిన ఎల్విపి వరంగల్ టెక్నీషియన్ నరేందర్ ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట/ ప్రతినిధి/ రాజు జమ్మికుంటమండలం జమ్మికుంట పట్టణం



మారుతీ నగర్ నివాసి అయిన కొలగాని రాధమ్మగుండెపోటుతో మృతిచెందడంజరిగింది. గర్రెపల్లి వెంకటేశ్వర్లు డీలర్ సమాచారము మేరకు సదాశివ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు నేత్రదానంపై అవగాహన కల్పించగా , కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్విపి టెక్నీషియన్ నరేందర్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్విపి ఐ బ్యాంక్ పంపడం జరిగింది. కొలగానిరాధమ్మ నేత్ర దానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన , భర్త ఈశ్వరయ్య, కుమారులు కోడళ్ళు, కొలగాని శ్రీనివాస్, శారద, రాజేందర్ వి6 వెలుగు విలేఖరి భబిత . లకు సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, వంగల రమేష్ , చిదురాల శ్రీనివాస్ కు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మచ్చ గిరి నరహరి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు ,లగిశెట్టి చంద్రమౌళి, మరియు బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.



# మొంథా తుఫాన్లో, పంటలు నష్టపోయిన, రైతులను ప్రభుత్వాలు తక్షణం ఆదుకోవాలి సిపిఐ( ఎం ) జిల్లా కమిటీసభ్యులుజాజిరి శ్రీనివాస్

సత్తుపల్లి అక్టోబర్ 30 ప్రజా గొంతుక న్యూస్ రాంబాబు :మొంథా తుఫాన్లో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వాలు తక్షణం ఆదుకోవాలి సిపిఐ( ఎం ) జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ సత్తుపల్లి మండల వ్యాప్తంగా మొంథా తుఫాన్ లో వర్షం ఈదురు గాలుల కారణంగా చేతికొచ్చిన వరి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గురువారం సిపిఐఎం సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కాకర్లపల్లి గ్రామంలో నష్టపోయిన వరి పంటలను సిపిఎం బృంద%శీ% పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు, కౌలు రైతులు పెట్టుబడులు పెట్టి ఎంతో కష్టపడి చేతికి వచ్చిన పంటలు నీటి పాలు అయ్యాయి ప్రభుత్వం వెంటనే పంట నష్టం అంచనా వేసి రైతులకు తగిన నష్టపరిహారం అందించాలన్నారు. తుఫాను తో పంటలు దెబ్బతిన్న బాధలో ఉన్న రైతాంగానికి మనోధైర్యం కల్పించి ఆర్థికంగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. రైతుల కష్టార్జితం పంటలు తుడిచిపెట్టుకుపోయిన ఈ పరిస్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే వ్యవసాయ నష్టం అంచనా వేసి ప్రతి రైతుకు సరైన నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల పట్ల ప్రభుత్వం కనీసం సానుభూతి చూపి వెంటనే సహాయ చర్యలు ప్రారంభించాలన్నారు. నష్టపోయిన పంటల వివరాలను గ్రామస్థాయిలో సర్వే చేసి తక్షణమే ఉపశమన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సత్తుపల్లి మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, మండల కమిటీ సభ్యులు అయినంపూడి సనంద రావు, కువారపు లక్ష్మణరావు, కావూరి వెంకటేశ్వరరావు, బెజవాడ లక్ష్మీనారాయణ, దాట్ల రాంబాబు, రైతులు కొలికపోగు శ్రీనివాసరావు, బర్రె వెంకటేశ్వరరావు, హెచ్ పుల్లయ్య, విస్రం వీరయ్య, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్‌తో నీటమునిగిన చంద్రమౌళి ఇల్లు స్పందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే

కాజీపేట, అక్టోబర్ 30 (ప్రజా గొంతుక):హనుమకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గంలోని కాజీపేట మండలం పరిధిలోని గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్, మడికొండ మెట్టు రామన్న కాలనీ రోడ్ నం.3లో మొంథా తుఫాన్ ప్రభావంతో నిన్న రాత్రి కురిసిన భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి.కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మద్దెల చంద్రమౌళి ఇంట్లోకి వర్షపు నీరు చేరి,ఇల్లంతా రెండు అడుగుల ఎత్తు వరకు నీరు నిల్వ ఉండటంతో కుటుంబ సభ్యులు రాత్రంతా నానా ఇబ్బందులు పడ్డారు.ఈ విషయం గురించి ఉదయం 7 గంటలకు చంద్రమౌళి 46వ డివిజన్ కాంగ్రెస్ నాయకులకు సమాచారం ఇవ్వగా,వెంటనే 46వ డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు, కాంటెస్ట్ కార్పొరేటర్ అభ్యర్థి వస్కుల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం అమర్నాద్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.తర్వాత వారు జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచారంలో ఉన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు కి వీడియో కాల్ ద్వారా వివరించగా, ఆయన వెంటనే స్పందించి జి డబ్ల్యూ ఎంసి అధికారులకు మరియు సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తదనంతరం జి డబ్ల్యూ ఎంసి జవాన్ మంద అనిల్, సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్ తమ సిబ్బందితో చేరుకుని నీటిని బయటకు పంపించి సమస్యను పరిష్కరించారు.ఎమ్మెల్యే నాగరాజు చంద్రమౌళి తో ఫోన్లో మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాన్ని తప్పకుండా ఆదుకుంటాను అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు టి. రాజేందర్, మునిగాల శ్రీధర్, వస్కుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు...








# దేశ ఐక్యతకు ప్రతీకగా రన్, ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొనాలి: ఎస్సై దీకొండ రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినోత్సవం సందర్భంగా 'రాష్ట్రీయ ఏక్తా దివస్ – 2025'ను పురస్కరించుకొని పోత్కపల్లి పోలీసు విభాగం ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం శుక్రవారం ఉదయం నిర్వహించనున్నట్లు ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత, సోదరభావాన్ని ప్రతిబింబించే ఈ కార్యక్రమంలో మండల ప్రజలందరూ, యువత, విద్యార్థులు, ప్రభుత్వ సిబ్బంది, అన్ని సంఘాల ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం భాగంగా 2 కిలోమీటర్ల రన్ ఉదయం 6:00 గంటలకు ఓదెల జగదాంబ సెంటర్ నుండి ఒర్రెగడ్డ వరకు నిర్వహించబడుతుంది. దేశ నిర్మాణంలో ఏకతకు ఉన్న ప్రాధాన్యతను గుర్తుచేస్తూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ లాంటి మహానేత స్ఫూర్తిని స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఎస్సై రమేష్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ "రన్ ఫర్ యూనిటీ"లో పాల్గొని జాతీయ ఏకతకు తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం 31 అక్టోబర్ 2025

# రైతును నట్టేట ముంచిన మొంథా తుఫాన్

- ఆరుకాలం కష్టం చేసిన రైతు కంట కన్నీరు
- రైతును ఆదుకోవాల్సింది ప్రభుత్వమే



అక్టోబర్ 30, ప్రజా గొంతుక, గజ్వేల్ మండలం :సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం సింగాటం గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావం వల్ల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం కారణంగా కోతకు వచ్చిన వరి పొలాలు నీట మునిగి రైతుకు తీవ్ర బాధను మిగిల్చాయి. ఆరుకాల కష్టం చేసి రైతు నోట్లో మట్టి కొట్టే విధంగా ప్రకృతి చేసిన విలయ తాండవం రైతుల్ని నట్టేట ముంచింది. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, నిండా మునిగిన మమ్మల్ని ప్రభుత్వం ఆదుకోవాలని, లేదంటే అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్న మాకు చావు తప్ప వేరే గత్యంతరం లేని పరిస్థితి అని తెలిపారు. అధికారులు జరిగిన నష్టపరిహారాన్ని సమీక్షించి ప్రభుత్వం తరఫున రైతులకు లబ్ధి చేకూర్చాలని వారు కోరారు.



# అన్ని బస్తీలకు రవాణా సౌకర్యం కల్పిస్తాం: కేల్లర్

మామిడిపల్లి గ్రామానికి త్వరలోనే ఆర్టీసీ బస్సులుఉచిత బస్సు ప్రయాణంతో డబ్బులు ఆదా: మహిళలు, విద్యార్థులు(ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 30:)మామిడిపల్లికి బస్సు సౌకర్యం కల్పించి ఆడపడుచులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.బడంగ్ పేట కార్పొరేషన్ లో అతిపెద్ద గ్రామం మామిడిపల్లి. ప్రజలు నిత్యం పట్టణప్రాంతాలకు వెళ్లేందుకు సొంత వాహనాలపై ఆధారపడాల్సి వస్తోంది. మహిళలు, విద్యార్థులు చిరు ఉద్యోగులు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి టెంపుల్ ఛైర్మన్ నరేష్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ ఛైర్మన్ విజయ్ గౌడ్, లాల్ సతీష్, జంగయ్య బృందం కేఎల్ఆర్ కు విజ్ఞప్తి చేశారు.ప్రజలకు రవాణా ఇబ్బందులు తొలగించి వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులను లక్ష్మారెడ్డి కోరారు. త్వరలోనే బస్సులు మామిడిపల్లికి వచ్చి ఆడపడుచులు, విద్యార్థులు, ఉద్యోగులకు కలుగుతున్న ఇబ్బందులు తొలుగుతాయని కిచ్చెన్న అన్నారు.ఇటీవలే ఆర్కేపురం డివిజన్ లో పలు కాలనీలకు బస్సు సౌకర్యం కల్పించటంతో ఉచితంగా ప్రయాణిస్తున్నామని కేఎల్ఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కిచ్చెన్నగారు మాట్లాడుతూ... బస్సు లేని ఊరు, కాలనీ లేకుండా చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆదిళ్ల నరేందర్, రాజ్ కుమార్, చీమలదారి చెన్నయ్య సహా పలువురు పాల్గొన్నారు.




# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాలల బంద్ విజయవంతం

ప్రజా గొంతుక అక్టోబర్ 30 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ముదిగొండ ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అక్టోబర్ 30న డిగ్రీ ఇంటర్ పీజీ యూనివర్సిటీ కళాశాలల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా భాగంగా గురువారం మండల కేంద్రంలోని ఇంటర్ జూనియర్ కళాశాలలో విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.పేద విద్యార్థులు స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ మెంట్ బిల్లులపై ఆధారపడి విద్య ను అభ్యసిస్తున్న విద్యార్థులు ఫీజులు చెల్లించలేని పరిస్థితి విద్యా కు దూరం అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగం పై విద్యార్థుల పై నిర్లక్ష్య ధోరణి తో వ్యవహరిస్తుందని అన్నారు.విద్యార్థులను విద్యా కు దూరం చేస్తూ ప్రభుత్వ రంగ విద్యా రంగాన్ని విస్మరిస్తుందని ఆరోపించారు.విద్యార్థులకు విద్యార్థి తల్లి తండ్రుల కి ప్రభుత్వ కాలేజీల పై నమ్మకం లేని పరిస్థితి ఏర్పడుతుందని ఆయన తెలిపారు.రాష్ట్రంలోని నెలకొన్న విద్యారంగ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు నాగచైతన్య,అశ్విన్,అశోక్,మధు,సౌమ్య,సావ్య,కావ్య, స్వాతి,చందన,జాస్విక, నరేష్,దీపక్,తదితరులు పాల్గొన్నారు.



# పర్ణశాల పి హెచ్ సి ను తనిఖీ చేసిన డిప్యూటీ డి ఎం హెచ్ ఓ

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండల పరిధిలోని పర్ణశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్. చైతన్య గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, ప్రతిరోజు ఆరోగ్య కేంద్రంలో పరిశీలించే అవుట్ పేషెంట్ వివరాలు, డెలివరీస్, మందులు సరఫరా, గురించి ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ రేణుక రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పీహెచ్సీ పరిసరాలను పరిశీలించి పిహెచ్సి ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేవిధంగా తగు చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ వెంకట నరసమ్మ, హెచ్ అమ్మాజీ, ఫార్మసిస్టు కృపారాణి, స్టాఫ్ నర్స్ సుజాత, హెచ్సీపి నాగేశ్వరరావు, ఎల్.టి సురేష్, ఆశలు పాల్గొన్నారు.



# పెద్ద సైదులు పార్థివ దేహానికి నివాళులర్పించిన

టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ ప్రజా గొంతుక న్యూస్, (అక్టోబర్ 30)సూర్యాపేట:పెన్ పహాడ్ మండల పరిధిలోని అన్నారం గ్రామంలో టిఆర్పీ నాయకులు మామిడి శోభన్ గౌడ్ తండ్రి మామిడి పెద్ద సైదులు గౌడ్ అనారోగ్యంతో మరణించడంతో ఆయన పార్థివ దేహానికి గురువారం పూల మాల వేసి నివాళులు అర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్, ఆయన వెంట పెన్ పహాడ్ మాజీ జడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య, తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు ఆవుల అంజయ్య యాదవ్, బొల్లె సైదులు, మీర్ అక్బర్,పెద్దబోయిన జానకి రాములు,ఏశబోయిన మల్లేష్, గుంటూరు విజయ్,బోడపట్ల మధు గౌడ్, పందిరి వీరస్వామి, గుడిపూరి శోభన్, మామిడి ఉదయ్,సుమన్, తదితరులు ఉన్నారు




# భారీ వర్షాలతో వరి ధాన్యం తడిసి ముద్ద, పంటరక్షణకురైతులపోరాటం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలో మొంథా తుపాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలు రైతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఇప్పటికే కోతకు సిద్ధమైన వరి పొలాలు నీటమునిగిపోయాయి. వర్షం మధ్యలో కష్టపడి కోసిన వరిని ఆరబెట్టే క్రమంలో అకాల వర్షం ముంచెత్తడంతో పొలాల్లో ఉన్న ధాన్యం మొత్తం తడిసి ముద్దయింది. వడ్ల మగ్గులు తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తడిసిన వరిని రక్షించుకోవడానికి రైతులు తమ శక్తిమేరకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎండ లేకపోవడంతో తడిసిన ధాన్యం ఆరడం కష్టంగా మారింది. పలు గ్రామాల్లో రైతులు ప్లాస్టిక్ కవర్లతో ధాన్యాన్ని కప్పి రక్షించేందుకు శ్రమిస్తున్నారు. వర్షం కారణంగా పొలాల్లో నీరు నిలిచిపోవడంతో పంటలు చెడిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. “సీజన్ మొత్తం కష్టపడి పండించిన పంట ఒక వర్షంతో నీటిలో కలిసిపోయింది” అని రైతులు ఆవేదన చెందుతున్నారు. తడిసిన ధాన్యం మార్కెట్‌లో కొనుగోలు చేయకపోతే భారీ నష్టం వాటిల్లుతుందని వారు పేర్కొన్నారు. వర్షాల కారణంగా కోత, మాగాణి పనులు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు తెలిపారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే ముందుకు వచ్చి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, నష్టపోయిన రైతులకు ఆర్థిక సహాయం అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతుల కష్టాలను గుర్తించి అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని గ్రామ ప్రజలు కూడా కోరుతున్నారు.



# ప్రజల భద్రత కోసం పోలీసులు

## అప్రమత్తంగా పర్యవేక్షణ : ఎస్సై దీకొండ రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఓదెల మండలంలోని మానేరు నది పరివాహక గ్రామాలైన గుంపుల, ఇందుర్తి, బాయమ్మపల్లి, రూప్ నారాయణపేట, పొత్కపల్లి, మడక, కనగర్తి, కేశవాపూర్, గుండ్లపల్లి ప్రజలు, రైతులు, రైతు కూలీలు, పశువుల కాపరులు, చేపలు పట్టే వారు, అలాగే గుంపుల శ్రీ రామభద్ర దేవాలయానికి దర్శనార్థం వచ్చే భక్తులు అప్రమత్తంగా ఉండాలని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ హెచ్చరించారు.మానేరునదిలోకి దిగడం, దాటే ప్రయత్నం చేయడం ప్రమాదకరమని ఆయన స్పష్టం చేశారు. అప్రమత్తత వల్ల ఎటువంటి ప్రాణ నష్టం చోటు చేసుకోకూడదన్న ఉద్దేశ్యంతో పోలీసులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు. మండలంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పోలీసు శాఖ చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలని ఎస్సై రమేష్ హెచ్చరించారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణలో రక్తదాన శిబిరం



జగిత్యాల జిల్లా అక్టోబర్ 30 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా పోలీసు అమరవీరుల త్యాగలను స్మరిస్తూ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. బ్లడ్ డొనేషన్ క్యాంప్ కు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ హాజరుకావడం జరిగింది.ఈ సందర్భంగా డీఎస్పీ లు వెంకటరమణ ,రఘు చంధర్, వివిధ సర్కిళ్ల సి. ఐ లు, ఎస్సై లు మరియు పోలీస్ సిబ్బంది, యువత స్వచ్ఛంద రక్తదానం చేశారు సుమారు 200 యూనిట్ల బ్లడ్ ను సేకరించడం జరిగిందని రెడ్ క్రాస్ సొసైటీ తెలిపింది.పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా ప్రతీ సంవత్సరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాకు నిర్వహిస్తున్నామన్నారు. పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా,నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలీసులు చేపడుతున్న ఇట్టి కార్యక్రమాలకు యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క రక్తదాన శిబిరంలో పాల్గొని బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరపున అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటరమణ ,రఘు చందర్, డాక్టర్ దీపిక, ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ సిరిసిల్ల శ్రీనివాస్, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు,సి.ఐ లు రామ్ నరసింహ రెడ్డి, రవి, కరుణాకర్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, యువత పాల్గొన్నారు.



# కానిస్టేబుల్ ఉమా కి బీజేపీ నాయకుల అభినందనలు.

(ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 30:) కేశంపేట్ మండల పరిధిలోని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఉమాకి అభినందనలు తెలియజేసిన బిజెపి మండల నాయకులు. రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ యువ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కొంతకాలంగా పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూన్నా ఉమా గారు ఇప్పుడు గ్రూప్ 2కి ఎంపికైన సందర్భంగా అభినందనలు తెలియడం జరిగింది. ఒకవైపు పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ మరోవైపు ఫ్యామిలీని చూసుకుంటూ. గ్రూప్ 2 కి ఎంపికై సెక్రెటరీయేట్ లో బాధ్యతలు నిర్వహించబోతున్న మీకు అభినందనలు మరిన్ని ఉన్నతమైన పదవులకు ఎదగాలని కోరుకుంటున్నాం. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కౌన్సిల్ సభ్యులు కంచుకోట మహేష్, మండల ప్రధాన కార్యదర్శి కల్వకుల్ తిరుపతి, పిప్పళ్ళ నరేందర్ మరియు బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మద్నూర్ సీసీఐ 7 కేంద్రాలు.మార్కెటింగ్.జిల్లా అధికారి. రమ్య



కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మద్నూర్ జిల్లా కామారెడ్డి ఆధీనంలో 7 జీన్నింగ్ మిల్లులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సీసీఐ కొనుగోలు కేంద్రాలుగా నోటిఫికేషన్ చేసి ఉన్నారు. కానీ స్లాట్ బుకింగ్ ద్వారా సీసీఐ వారి ఎల్ 1.ప్రకారం ఒక మిల్లు కెపాసిటీ వరకు ఆ మిల్లు మాత్రమే కనబడుతుంది. అక్కడికి తీసుకుని వెళ్ళాలి. సీసీఐ ద్వారా పత్తిని అమ్మకమునకు తీసుకొని వచ్చే రైతు సహోదరులకు తెలియజేయునది ఏమనగా, పత్తి యొక్క తేమ 8% నుంచి 12 % నకు మించి ఉండరాదు. పత్తి యొక్క పింజ రకాన్ని బట్టి 50రూ. తేమ శాతాన్ని బట్టి 81బి82 రూ. రేటు తగ్గుతుంది. కావున ఇది రైతులు గమనించగలరు. కావున పత్తి అమ్ముకోవడానికి వచ్చే రైతులు పత్తిని తమ కల్లాల వద్దనే ఆరబెట్టుకుని తీసుకొని రావాల్సిందిగా విన్నపము. సీసీఐ కేంద్రానికి అధిక తేమశాతంతో పత్తిని తీసుకొని వచ్చి రైతులు ఇబ్బంది పడవద్దని కోరుచున్నాము. అకాల వర్షాల కారణంగా ముందుగానే ప్రారంభించవలసిన సీసీఐ కొనుగోలు కేంద్రాలను తేదీ 31/10/2025 శుక్రవారం రోజున ప్రారంభించబడుతుందని తెలుపుచున్నాము. రైతులు తాము పండించిన పత్తి పంటను సీసీఐ కేంద్రానికి అమ్మకానికి తీసుకువచ్చే రైతులు /కౌలు రైతులు ముందుగా వ్యవసాయ అధికారులను సంప్రదించి కిసాన్ యాప్ లో వ్యవసాయ అధికారుల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న అనంతరం రైతులు కిసాన్ కపాస్ యాప్ ద్వారా రైతులు ముందుగానే స్లాట్ బుకింగ్ చేసుకొని , ఈ కిసాన్ కపాస్ యాప్ నందు ముందుగానే పట్టా పాస్ బుక్ , ఆధార్ కార్డు , బ్యాంకు పాస్బుక్ జిరాక్స్ ను జత చేయవలసి ఉంటుంది . ఒకవేళ స్లాట్ బుకింగ్ చేసుకున్న తేదీ రోజున అనివార్య కారణాల చేత పత్తిని అమ్ముకోవడానికి రాని ఎడల తిరిగి అదే రోజు స్లాట్ బుకింగ్ క్యాన్సల్ చేసుకోవలసి ఉంటుంది. ఈ సౌకర్యం రైతు సహోదరులకు మూడు పర్యాయాలు ఉంటుంది. కానీ మూడు పర్యాయాలు ముగిసిన అనంతరం రైతుల స్లాట్ బుకింగ్ నిలిపివేయబడుతుంది. తిరిగి చేసుకోవాలంటే సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించిన పిదపనే కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారికి అమ్ముకునే వెసులుబాటు ఉంటుంది.పి. రమ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి, కామారెడ్డి.



# ఆత్మ గౌరవాన్ని వదులుకోము,

## అవమానాన్ని సహించము ఎమ్మార్పీఎస్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా డిగ్రీ, జూనియర్ కళాశాలలలో గురువారం ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి ఏపూరి వెంకటేశ్వర్‌రావు, ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ గుండ్ల రాకేష్ పాల్గొన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన వారు, “ఆకలినైనా బరిస్తాం కానీ ఆత్మగౌరవాన్ని వదులుకోము, అవమానాన్ని సహించము” అని పేర్కొన్నారు. నవంబర్ 1న హైదరాబాద్‌లో జరగనున్న ఆత్మగౌరవ ర్యాలీలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని దళితుల గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని రాకేష్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఏపూరి వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ, దళితులపై జరిగే అన్యాయాలను ఎదుర్కోవాలని, నిందితులకు కఠిన శిక్షలు పడే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.కన్నూరి ధర్మేందర్, కాసిపేట రాజయ్య, దశరథం, రాజేందర్, ఎల్లస్వామి, ప్రసన్న, హర్షిత్, సౌమ్య తదితరులు పాల్గొన్నారు



# గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



నాపై సోషల్ మీడియాలో వచ్చే దుష్ప్రచారాలను నమ్మొద్దు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిచౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని లక్కారం, చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని చెరువులను పరిశీలించి గంగా పూజను నిర్వహించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని చెరువు నిండినప్పుడు కాలనీలు జలమయం కాకుండా తీసుకోవలసిన చర్యలతో అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే.మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ డెవలప్మెంట్ కు 500 కోట్ల రూపాయలతో ప్రణాళిక రూపూదిద్దబోతుంది చౌటుప్పల్ చెరువు నుండి ఏలాంటి నష్టం జరగకుండా ముందస్తుగా ప్రణాళికలు వేసి దండు మల్కాపురం, లక్కారం వద్ద వరదనీరును డైవర్ట్ చేయడంతో మున్సిపాలిటీ ప్రజలకు వరద ముప్పు తప్పింది. పార్టీ మారుతున్నానని సొంత పార్టీ వాళ్లు,బయట పార్టీ వాళ్లు నాపై కావాలని దుష్ప్రచారం చేస్తున్నారు.ప్రజలు దుష్ప్రచారాలను ఎవరు నమ్మవద్దు.నేను ఏదైనా నిర్ణయం తీసుకున్నట్లయితే స్వయంగా ప్రెస్ మీట్ పెట్టి మరి ప్రకటిస్తా,నేను ప్రస్తుతం సిన్సియారిటీ కలిగిన కాంగ్రెస్ కార్యకర్త ,మరియు ఎమ్మెల్యేను పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే పని చేస్తాను.నా ముందు మునుగోడు అభివృద్ధి తప్ప, మరో ఆలోచన లేదని అన్నారు.ఈ కార్యక్రమములో ఆర్డీఓ శేఖర్ రెడ్డి,మున్సిపల్ కమీషనర్ వెంకట్ రామ్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్,బొంగు జంగయ్య గౌడ్, మొగుదాల రమేష్,బత్తుల విప్లవ్ గౌడ్,బాబా షరీఫ్,సందగల్ల సతీష్,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి కామిశెట్టి భాస్కర్ ఉడుగు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# వ్యక్తి అదృశ్యం పై కేసు నమోదు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం: మండలం లో ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/30ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన అశ్వాపురం పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అశ్వాపురం మండలం మిట్టగూడెం గ్రామానికి చెందిన అక్కినపల్లి కిషోర్(39) ఈ నెల 26న మధ్యాహ్న సమయంలో తన ఇంటి నుండి బైక్ పై మణుగూరు వెళ్లి తిరిగి రాలేదు.. దీంతో వారు బంధువులు, తెలిసిన వాళ్ల ఇళ్లలో వెతుకినా ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అశోక్ రెడ్డి తెలిపారు. ఎవరైనా ఇతనికి సంబంధించిన వివరాలు గానీ ఆచూకీ గానీ తెలిసినట్లయితే 8712682093 నెంబర్ కు తెలియజేయగలరని సీఐ తెలిపారు.



# కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం లో

## డి పి సి. సమావేశం

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్. 89వ డీపీసీ సమావేశం గురువారం మినీ కాన్ఫరెన్స్ హాల్లో డీపీసీ యొక్క చైర్మన్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ %ఐఖ్రాజ% కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. టీజీ - ఐపాస్ ఆన్లైన్ మొత్తం దరఖాస్తులు (1511) దానిలో (1462) పరిశీలన (1462) ఆమోదం పొందినవి , (205) వివిధ కారణాల వలన తిరస్కరించబడినటీ. ప్రైడ్ స్కీమ్ సీపీ. కింద ఎజెండా అంశాలను చర్చించారు. (03) దరఖాస్తులు మంజూరైన పెట్టుబడి రాయితీ రూ.8,93,203/- (ఎనిమిది లక్షల తొంబై మూడు వేళా రెండు వందల మూడు రూపాయలు మాత్రమే) మరియు ట్సప్ప్లీ(04) మంజూరైన దరఖాస్తులు పెట్టుబడి సబ్సిడీ మొత్తం రూ.13,20,872/- (పదమూడు లక్షల ఇరవై వేళా ఎనిమిది వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే). మంజూరి చేయబడినవి.ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ %ఎ% లాలూ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# యూ డైస్ పై దిశ నిర్దేశ కార్యక్రమ సమావేశం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం:మండలం, ప్రజా గుంతకల్ న్యూస్ అక్టోబర్/30 లోని ప్రతి పాఠశాలలో అన్ని తరగతులు విద్యార్థులు సంఖ్య కచ్చితంగా నమోదు అయ్యి ఉండాలని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ముఖ ఆదారిత హాజరు కచ్చితంగా ఉండాలని, గైర్హాజరు అనేది ఉండకూడదు అని మండల విద్యాశాఖ అధికారి వీరాస్వామి అన్నారు.ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ప్రతి పాఠశాల ఆవరణలో కచ్చితంగా.పలు రకాల మొక్కలు కరివేపాకు,మునగ, చింత ఉసిరి, పనస,వెలగ, మారేడు, నేరేడు, పూల మొక్కలు మరియు ఔషధ మొక్కలు ఉండాలని, విద్యార్థులకు త్రాగునీరు, కరెంటు,మరుగుదొడ్లు సరిగా ఉండే విధంగా చూడాలని, విషయ సామర్థ్యాలు మరియు ఉపాధ్యాయుల బోధన సామర్థ్యాలపై పరిశీలన, ధ్రువీకరణ కోసం జిల్లా నుండి బృందాలు నవంబర్ మొదటి వారం లో వస్తారని అన్నారు. అనంతరం యూ డైస్ పై ఉపాధ్యాయులకు పాఠశాల, విద్యార్థుల పురోగతిపై సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లెలముడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోపి వరప్రసాద్, సీతారామపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మేరీ మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# సీజే గవాయిపై దాడిమా ఆత్మగౌరవంపై దాడే! నవంబర్ 1న ఛలో హైదరాబాద్ ఆత్మగౌరవ ర్యాలీకి రండి: రావుగల బాబుమాదిగ

(ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 30:)సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయిపై దాడి దళితుల ఆత్మగౌరవంపై దాడిగా ఎంఎస్పి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగల బాబు మాదిగ వ్యాఖ్యానించారు.మహేశ్వరం కేంద్రంలో జరిగిన ఎంఎస్పి కీలక కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ:-ఆత్మగౌరవం జోలికొస్తే ఎవరినీ సహించేది లేదు.సీజే గవాయి పై దాడి చేయడమంటే రాజ్యాంగ స్ఫూర్తిపై దాడి చేయడమే అని అన్నారు.20 రోజులు గడిచినా దాడి చేసిన లాయర్ రాకేష్ కిషోర్‌పై ఇప్పటికీ కేసు, అరెస్టులు జరగకపోవడం నిరసనీయమని ఆయన పేర్కొన్నారు.ఉన్నత కులానికి చెందిన జడ్జిపై ఇలాంటిదై ఉంటే,ఇప్పటికి దేశమంతా రగిలిపోయేది అని ఆయన ప్రశ్నించారు.దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు,రాజ్యాంగాన్ని గౌరవించేందుకు నవంబర్ 1న హైదరాబాద్ ఎల్బీ స్టేడియం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి సెక్రటేరియట్ పక్కన ఉన్న పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆ ర్యాలీలో కుల, మత,పార్టీ తేడా లేకుండా రాజ్యాంగ విలువలను నమ్మే ప్రతీ ఒక్కరూ పాల్గొని దళితుల ఆత్మగౌరవానికి మద్దతు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఘనంగా హాలియా సాయి బాబా గుడి వార్షికోత్సవం.......



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/షేక్ షాకీర్: హాలియా: అక్టోబర్:30 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియాలోని సాయిబాబా గుడి వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో సుజాత, తేలపోలు శేఖర్, కోట నాగిరెడ్డి, కట్ల సైదులు పాల్గొనడం జరిగింది

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం31అక్టోబర్2025



# పాఠశాల అభివృద్ధి పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, రాబోయే 5%-%10 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులు నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఎస్.ఎం.సి తీర్మానాల ప్రకారం పాఠశాలల్లో స్పష్టమైన మార్పు కనిపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూనియర్ కళాశాల అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో ఉన్నందున వాటిని కూడా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కొత్త తహసిల్దార్ కార్యాలయాల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి డిసెంబర్ చివరినాటికి అందుబాటులోకి తేవాలని, అనవసర ఆలస్యాలు చేయవద్దని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఈ.ఈ. పి.ఆర్. గిరీష్ బాబు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# భారత గడ్డ పైన సిపిఐ కి వందేళ్ల చరిత్ర

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ముగింపు ఉత్సవాలు.డిసెంబర్ 26న ఖమ్మంలో ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ 40 దేశాల నుంచి హాజరుకానున్న ప్రతినిధులు గ్రామ గ్రామాన విరివిరిగా విరాళాలు ఇవ్వండి ఉత్సవాల వేడుకల్లో పాల్గొనండి.సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు చర్ల. ఇంటింటికి సిపిఐ ప్రచారంలో కరపత్రాలు పంచుతూ విరాళాలు సేకరిస్తున్న సందర్భంగా కల్లూరి మాట్లాడుతూ. భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో ఆవిర్భవించిందని సిపిఐ కి భారత గడ్డపైన వందేళ్ల చరిత్ర ఉన్నది. వందేళ్లుపూర్తిచేసుకున్నది.భారతదేశవ్యాప్తంగా వందేళ్ళ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారని. ముగింపు ఉత్సవాల భారీ బహిరంగ సభకు మనమంతా ఎర్రదండై కదిలి జయప్రదం చేయాలని. కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ మండల కార్యదర్శి నూప పోతయ్య మండల సహాయ కార్యదర్శిలు కోటి ముత్యాలరావు చల్లా లక్ష్మీనారాయణ మండల కార్యవర్గ సభ్యులు కోడి రెక్కల రాజారావు కట్టం నాగేశ్వరరావు కోటా శంకర్ మోట్ల ఆదిలక్ష్మి వెంకటేశ్వర్లు. శ్రీను లక్ష్మి తదితరులు పాల్గొన్నారు




# ఇందిరమ్మ లబ్ధిదారులను గుర్తించేది

నాయకులా.....? అధికారులా....?ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: ఇందిరమ్మ లబ్ధిదారులను గుర్తించేది కాంగ్రెస్ పార్టీ నాయకులా..? లేక అధికారులా...? అని ప్రశ్నిస్తూ దుమ్ముగూడెం మండల పరిషత్ కార్యాలయం ఎదుట గురువారం సిపిఎం పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ అంజి పాక గ్రామపంచాయతీ పరిధిలో రెండు రెవిన్యూ గ్రామాలు ఉండగా అంజి పాక గ్రామపంచాయతీకి 24 ఇల్లు మంజూరు అయితే కేవలం జడ్ వీరభద్రపురం గ్రామానికి ఐదు ఇల్లు మాత్రమే కేటాయించారని అన్నారు.మిగిలిన19 ఇల్లు అంజి పాక గ్రామానికి కేటాయించారని, ఏ ప్రాతిపాదికన వారిని గుర్తించారని జడ్ వీరభద్రపురం గ్రామంలో కూడా ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు ఉన్నాయని, వారికి కూడా అర్హతలు ఉన్నాయని, కనీసం గ్రామ సభ కూడా నిర్వహించకుండా అధికారులు ఇష్టానుసారంగా లబ్ధిదారులను గుర్తించాలని ఆరోపించారు. అర్హులైన పేదవారిని గుర్తించి పారదర్శకంగా ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ సమస్య పై ఎంపీడీవో కి వినతి పత్రం అందజేయగా..... ఎంపీడీవో మాట్లాడుతూ మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల విషయంపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొరసా చిలకమ్మ.,మండల కమిటీ సభ్యులు సరియం కోటేశ్వరరావు, కొమరం చంటి, సరెయం రాజమ్మ, కల్లూరి లక్ష్మణరావు, సత్తిబాబు, చిట్టిబాబు,నరసింహారావు, భద్రమ్మ, గంగమ్మ, జానకి, రేవతి, వెంకటమ్మ,జ్యోతి, నరసమ్మ, సమ్మక్క,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా షెల్టర్ అపార్ట్మెంట్స్ లో పర్యటించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 30 (ప్రజాగొంతుక) : ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు పాదయాత్ర చేపడుతున్నామని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. డివిజన్ పరిధిలోని ప్రజా షెల్టర్ అపార్ట్మెంట్స్ లో పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై గురువారం కార్పొరేటర్ ఉప్పలపాటి కాలనీలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పర్యటించి అపార్ట్మెంట్ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజా షెల్టర్ అపార్ట్మెంట్స్ సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. డివిజన్ లో దశల వారీగా సమస్యలను పరిష్కరిస్తున్నామని అన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణనలోకి తీసుకొని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రత్యేక చొరవతో డివిజన్లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతాల్లో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏ ఈ సంతోష్, వర్క్ ఇన్స్పెక్టర్లు నవీన్, అన్వర్, స్థానిక నాయకులు, ప్రతాప్ రెడ్డి నరేందర్ రెడ్డి, శివయ్య,కాసర్ల శ్రీనివాస్, గోపాల కృష్ణ, శివారెడ్డి, శంకర్, శివ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు మద్దతుగా మంత్రి జూపల్లి,జగదీశ్వర్ గౌడ్ ప్రచారం

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 30 (ప్రజాగొంతుక) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నవీన్ యాదవ్ కు ఎర్రగడ్డలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మద్దతుగా మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి జగదీశ్వర్ గౌడ్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నవీన్ యాదవ్ విజయానికి పూర్తి మద్దతు ప్రకటిస్తూ ప్రచారం చేశారు. ప్రచారం లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలని వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# అన్ని బస్తీలకు రవాణా సౌకర్యం కల్పిస్తాం: కెఎల్ఆర్

మామిడిపల్లి గ్రామానికి త్వరలోనే ఆర్టీసీ బస్సులు ఉచిత బస్సు ప్రయాణంతో డబ్బులు ఆదా: మహిళలు, విద్యార్థులు (ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 30:)మామిడిపల్లికి బస్సు సౌకర్యం కల్పించి ఆడపడుచులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.బడంగ్ పేట కార్పొరేషన్ లో అతిపెద్ద గ్రామం మామిడిపల్లి. ప్రజలు నిత్యం పట్టణప్రాంతాలకు వెళ్లేందుకు సొంత వాహనాలపై ఆధారపడాల్సి వస్తోంది. మహిళలు, విద్యార్థులు చిరు ఉద్యోగులు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి టెంపుల్ ఛైర్మన్ నరేష్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ ఛైర్మన్ విజయ్ గౌడ్, లాల్ సతీష్, జంగయ్య బృందం కేఎల్ఆర్ కు విజ్ఞప్తి చేశారు.ప్రజలకు రవాణా ఇబ్బందులు తొలగించి వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులను లక్ష్మారెడ్డి కోరారు. త్వరలోనే బస్సులు మామిడిపల్లికి వచ్చి ఆడపడుచులు, విద్యార్థులు, ఉద్యోగులకు కలుగుతున్న ఇబ్బందులు తొలుగుతాయని కిచ్చెన్న అన్నారు.ఇటీవలే ఆర్కేపురం డివిజన్ లో పలు కాలనీలకు బస్సు సౌకర్యం కల్పించటంతో ఉచితంగా ప్రయాణిస్తున్నామని కేఎల్ఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ... బస్సు లేని ఊరు, కాలనీ లేకుండా చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆదిళ్ల నరేందర్, రాజ్ కుమార్, చీమలదారి చెన్నయ్య సహా పలువురు పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీ గారికి మంత్రి పదవి ఇవ్వాలి



కామారెడ్డి జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకరించాలిటిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలుప్రజాగొంతుక. ప్రతినిధి కామారెడ్డి. కరుణాకర్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ గారికి మంత్రి పదవిని ఇచ్చి కామారెడ్డి జిల్లా అభివృద్ధికి సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కామారెడ్డి అభివృద్ధి కోసం పాటుపడ్డ వ్యక్తి షబ్బీర్ అలీ గారు అని 15 సంవత్సరాల నుండి కామారెడ్డి అభివృద్ధికి లేక ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని కనీసం విద్యార్థుల కోసం ఉన్నత విద్యాసంస్థలు లేనటువంటి జిల్లాగా కామారెడ్డి నిలిచిపోయిందని,అభివృద్ధి పనులకు నిధులు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్యలకు పరిష్కారం జరగాలంటే షబ్బీర్ అలీ గారికి మంత్రి పదవి ఇవ్వడం ద్వారానే సాధ్యమవుతుందని ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ కేంద్ర అధిష్టానం గుర్తించాలని,మంత్రి పదవి వచ్చే విధంగా ముఖ్యమంత్రి కృషి చేయాలని అన్నారు.



# అనాథ పిల్లలందరికీ విద్య అందేలా చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంపెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ లో గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఐ.సి.పి.ఎస్ కార్యకలాపాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని అనాథ, పాక్షిక అనాథ పిల్లలు తప్పనిసరిగా చదువుకునేలా చూడాలని ఆదేశించారు. పిల్లల తల్లిదండ్రుల పేర్లపై ఉన్న ఆస్తులను రక్షిస్తూ, పిల్లలకు హక్కులు దక్కేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనాథ పిల్లలకు విద్యా అవకాశాలు కల్పించడంలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. సంక్షేమ శాఖ జాబితాను ఆమోదించి కేజీబీవీ, గురుకులాల్లో సీట్లు కేటాయించాలని ఆదేశించారు.చదువు పూర్తి చేసిన పిల్లల పరిస్థితి పై నిరంతర ట్రాకింగ్ ఉండాలని, ఏటీసీ కోర్సుల్లో ఆసక్తి ఉన్నవారిని ప్రోత్సహించాలని సూచించారు. చైల్డ్ కేర్ టోల్‌ఫ్రీ నంబర్ 1098 కు వచ్చే ప్రతి ఫిర్యాదు తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. పోక్సో కేసుల పరిహారం పెండింగ్ లేకుండా చూడాలని, బాలసదనంలో పరిశుభ్రత, ఆహారం నాణ్యత, పిల్లల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.సుల్తానాబాద్‌లో నిర్మాణంలో ఉన్న బాలసదనం పనులను డిసెంబర్ నాటికి నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. పిల్లలు ఎక్కడా భిక్షాటన చేయకుండా రైల్వే స్టేషన్‌లు, దేవాలయాలు, బస్టాండ్లు, జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నిరంతర తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అనుమతి లేకుండా నడుస్తున్న అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలపై చర్యలు తీసుకోవాలని, ప్రతి గ్రామంలో ఐ.సి.పి.ఎస్‌పై అవగాహన కల్పించాలని కలెక్టర్ అన్నారు. బాల్యవివాహాలు, అక్రమ అబార్షన్ కేసులను నిరోధించాలని అధికారులను ఆదేశించారు.



# ముక్కెర వారి నామకరణ వేడుకలో పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/30 పివి కాలనీ లో గల కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ నందు ముక్కెర రాజశేఖర్, స్పందన తనయుడు ధృవిత్ యాదవ్ నామకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , మైనారిటీ అధ్యక్షులు రహీం పాష , మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు	చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఓవర్సీస్ స్కాలర్ షిప్ బకాయిల విడుదల మంత్రి అడ్లూర



జగిత్యాల జిల్లా అక్టోబర్ 30 ప్రజా గొంతుక న్యూస్గత ప్రభుత్వం చేసిన అప్పులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ విద్యార్థుల భవిష్యత్ దృష్టిలో ఉంచుకునిఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల విద్యార్థులందరికీ విద్య ద్వారా సమాన అవకాశాలు వారి ఉజ్వల భవిష్యత్ కోసం ఒక్కో విద్యార్థికి ఓవర్సీస్ పథకం కింద రూ .20 లక్షలు ఇచ్చాం.2, 288 విద్యార్థులకు గాను, సుమారు రూ. 304కోట్ల నిధులు విడుదల చేశాం.అక్టోబర్ 2025 లో ఇప్పటివరకు 3642 మంది విద్యార్థులకు గాను రూ.463 కోట్లు విడుదల చేశాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసి2022 నుంచి ఈ రోజు వరకు బకాయిలను మొత్తంవిడుదల చేశాం. అర్హతకలిగిన విద్యార్థులకు నేరుగా వారు బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమవుతుంది.విదేశాల్లో ఉన్నత విద్యను కొనసాగిస్తున్న మన తెలంగాణ విద్యార్థులు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను గమనించి ఓవర్సీస్ స్కాలర్ షిప్ నిధులను మా ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది.ఈ నిధుల విడుదల ద్వారా విద్యార్థుల కలలను నేరవేర్చడంతో పాటు వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతుందివిద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదనను మా ప్రభుత్వం అర్థం చేసుకుంది.యూకే ,అమెరికా యూరప్ ఆస్ట్రేలియాతో పాటు పలు విదేశాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మా ప్రభుత్వం ఊరట కల్పించింది.ప్రస్తుతం విదేశాల్లో అననూకూల పరిస్థితుల కారణంగా మన రాష్ట్ర విద్యార్థులు పడుతున్న ఇబ్బందులకు ఈ నిధుల ద్వారా వారికి ఉపశమనం లభిస్తుంది.సంక్షేమ హాస్టల్స్ లో ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీ హాస్టల్స్ తక్షణ ఇబ్బందులను అధిగమించేందుకు రూ. 60 కోట్లు విడుదల చేశాం.ఇవి జిల్లా కలెక్టర్లు, సెక్రటరీ పరిధిలో ఉంచాం.సంక్షేమ హాస్టల్లో ఏ సమస్య ఉన్న తక్షణ పరిష్కారం కోసం నిధులు మంజూరు చేశాం.సీఎం సహాయ నిధి నుంచి సంక్షేమ హాస్టల్ పిల్లలకు నిదులు అందించాం .119 నియోజకర్గాల్లో సుమారు రూ. 200 కోట్ల బడ్జెట్ తోని యంగ్ ఇంటి గ్రేటేడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు.గత 10 ఏళ్లు పరిపాలించిన వారు సంక్షేమ హాస్టల్స్ పిల్లల డైట్ కోసం ఆలోచన చేయలేదుమా సీఎం, డిప్యూటీ సీఎం చొరవతో డైట్ ఛార్జీలు పెంచాంమా అధికారులందరూ సంక్షేమ పాఠశాలలు, హాస్టల్స్ విద్యార్థులకు ఏ సమస్య ఉన్న తక్షణం పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తున్నారు.అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి అర్హత ఉన్న వారికే ఇస్తాం .... అనర్హులకు ఇవ్వం.ఈ నిధుల విడుదలకు కృషి చేసిన మా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క కు ధన్యవాదాలు ఈ పత్రికా సమావేశంలో వెల్ఫేర్ చీఫ్ సెక్రటరీ సభ్యసాచి గోష్, ఎస్ సి డి డి చీఫ్ సెక్రటరీ బుద్ధ ప్రకాష్, కమిషనర్ క్షితిజ, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అదనపు డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూతల స్వర్గం ఎత్తిపోతల జలపాతం.



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్ :30నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నుంచి మాచర్ల మార్గంలో 15 కి.మీ దూరంలో ఉంది 70 అడుగుల ఎత్తైన జలపాతం. కృష్ణానది ఉపనది అయిన నక్కవాగు, చంద్రవంక వాగు, తుమ్మల వాగు కలయికే ఈ సుందర జలపాతం. చుట్టూ ఎత్తైన కొండలు, దట్టమైన అడవులు.. పాల నురగల జలపాతాలు.. ఊహించుకుంటనే ఎంత బాగుందో కదా. వర్షాలు పడితే చాలు జలపాతాల అందాలను చూస్తూ ఎంత సమయమైనా అక్కడే ఉండిపోవాలి అనిపిస్తుంది. ఆ అందాలు ఇప్పుడు ఎక్కడో కాదండోయే మన రాష్ట్రంలోనే దర్శనమిస్తున్నాయి. ఎగువ ప్రాంతాలలో భారీగా కురుస్తున్న వర్షాలకు జలపాతాలు పొంగి పొర్లుతున్నాయి.గత రాత్రి కురిసిన భారీ వర్షానికి పర్యాటక ప్రాంతమైన ఎత్తిపోతల జలపాతం వరద నీటితో జలకళను సంతరించుకుంది. ఎగువ ప్రాంతంలో భారీగా వర్షం పడటంతో ఎత్తిపోతలకు వాగులు, అటవీ మార్గాల ద్వారా వరద వచ్చి చేరుతోంది. దీంతో 70 అడుగుల ఎత్తు నుంచి నీరు కిందకు ప్రవహిస్తోంది. ఎత్తిపోతల జలపాతం నయాగరా అందాలను తలపిస్తోంది. నల్లమల అటవీ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు ఎత్తిపోతలకు నీటి ప్రవాహం మొదలైంది. మట్టితో కూడిన ఎర్ర నీరు అంత ఎత్తైన కొండల నుంచి కిందకు పడుతుండటంతో పర్యాటకులు ఎత్తిపోతలను చూసేందుకు క్యూ కడుతున్నారు. రెండు నెలలు ఆలస్యంగా వరద నీరు ఎత్తిపోతలకు చేరుకుంది.అటు సాగర్ ప్రాజెక్ట్, నాగార్జునుడి కొండ, మ్యూజియంను తిలకించేందుకు వచ్చే పర్యాటకులు ఎత్తిపోతల వద్దకు ఎట్టకేలకు నీరు చేరడంతో రెండు రాష్ట్రాల్లోని పర్యావరణ ప్రేమికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ జలపాతం సుమారు 3 కి.మీ మేర ప్రవహించి చివరకు కృష్ణా నదిలో కలుస్తుంది. పక్కనే ఉన్న కొండపై నుంచి ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ ఒక వ్యూ పాయింట్ ఏర్పాటు చేసింది.



# రోడ్డుకి ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగింపు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:30:: మద్దూరు న్యూస్::మద్దూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పరిధిలో గల హిందుస్థాన్ పెట్రోల్ బంక్ నుండి చేర్యాలకు వెళ్లే మార్గ మధ్యలో, రహదారులకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు మరియు కంప చెట్లు పెరిగి, చెట్ల కొమ్మలు బాటసారులకు, వాహనదారులకు మరియు బస్సు ప్రయాణానికి ప్రజలు పడుతున్న ఇబ్బందులను, ప్రజల భద్రతని దృష్టిలో పెట్టుకొని రోడ్ల మీద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్న, చేర్యాల పట్టణ సీఐ శ్రీను మరియు మండల స్థానిక ఎస్.ఐ షేక్ మహబూబ్ లతో పాటు పోలీస్ సిబ్బంది గురువారం అట్టి చెట్లను జెసిబి సాహాయంతో తోలగించడం జరిగింది. దీంతో రహదారి ఎప్పటిలాగా విశాలంగా మారడంతో పాటు దారికి అడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడంతో వాహనదారులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.



# కామారెడ్డి జిల్లా కలెక్టర్ తో జుక్కల్ శాసనసభ్యులు సమావేశం.

కామారెడ్డి ప్రజగొంతుక. ప్రతినిధి. కరుణాకరు కలెక్టర్ ఛాంబర్ లో గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , జుక్కల్ శాసన సభ్యులు లక్ష్మి కాంతారావు సమక్షంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులతో అభివృద్ధి పనుల పై చర్చించారు ఇందులో సంబంధిత అటవీ శాఖ, విద్యా, వైద్యం, డి ఆర్. డి ఓ. డి సి హెచ్. ఓ ఆర్ అండ్ బి, %వవజూతీ%, వివిధ శాఖల ప్రగతి, అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు, వంటి అంశాలపై చర్చించారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , శాసన సభ్యులు తెలిపారు.ఇందులో సబ్ కలెక్టర్ కిరణ్మయి, డి ఎఫ్. ఓ.నిఖిత సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బీసీ జిల్లా మహిళా అధ్యక్షురాలి నియామకం



కామారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలిగా బాజ లలితని నియామకం చేయడం జరిగింది. కామారెడ్డి ప్రజగొంతుక. ప్రతినిధి కరుణాకర్. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సాప శివరాములు,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు నియామక పత్రం అందచేశారు.బిసి సంక్షేమ సంఘం మహిళా విభాగాన్ని క్షేత్ర స్థాయిలో బలోపేతమే లక్ష్యంగా మహిళా విభాగాన్ని పటిష్టం చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.బీసీ బిల్లులో మిహిళలకు ప్రత్యేక కోటా కేటాయించాలని కోరారు.

# అభివృద్ధి పనులువేగవంతంచేయాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష






ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. గురువారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో అభివృద్ధి పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నగర కార్పొరేషన్ పరిధిలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద చేపట్టిన పనులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పర్యవేక్షిస్తూ చిన్నచిన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి సకాలంలో పనులు పూర్తయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్ అండ్ బి ఈఈ భావ్ సింగ్, మున్సిపల్ ఈఈ రామన్, ఇతర అధికారులు పాల్గొన్నారు

# రామగుండం నగర అభివృద్ధికి 50 కోట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం రామగుండం నగర అభివృద్ధి కోసం ప్రభుత్వం మరో 50 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం నగర కార్పొరేషన్ పరిధిలో రెండు ప్రధాన అభివృద్ధి పనులు చేపట్టేందుకు యూ.ఐ.డి.ఎఫ్ (యుఐడిఎఫ్ ) స్కీం క్రింద ప్రభుత్వం తాజాగా 50 కోట్ల రూపాయల బడ్జెట్ విడుదల చేసిందని ఆయన తెలిపారు. ఈ రెండు పనులకు నేషనల్ హౌసింగ్ బ్యాంకు 40 కోట్ల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం 10 కోట్ల రూపాయలు విడుదల చేస్తుందని తెలిపారు. నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, డ్రైనేజ్, రహదారులు, తాగునీటి వ్యవస్థ మెరుగుదల వంటి పనులు ప్రాధాన్యతగా చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ పనులను మార్చి 2026 నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు.

# వైద్య విద్యార్థులుధైర్యంగా ముందుకు సాగాలి :జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష







ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం వైద్య వృత్తిని ఎంచుకున్న విద్యార్థులు ఎటువంటి విపత్కర పరిస్థితుల్లోనూ ధైర్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. గురువారం రామగుండంలోని సింగరేణి వైద్య కళాశాలలో జరిగిన వైట్ కోట్ సేర్మనీలో కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య కోర్సును ఎంపిక చేసుకుని మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన సింగరేణి వైద్య కళాశాలలో అన్ని సౌకర్యాలు, నిబద్ధతతో పనిచేసే ఫ్యాకల్టీ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వైట్ కోట్ సేర్మనీ వైద్య సేవల పట్ల అంకితభావానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. రాబోయే సంవత్సరాలు విద్యార్థుల భవిష్యత్తులో కీలకమని, ఒత్తిడి, నిరుత్సాహం వచ్చినా ఆత్మవిశ్వాసం కోల్పోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. నరేందర్, డా. లావణ్య, డా. ప్రదీప్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శుక్రవారం31అక్టోబర్2025

## వరద ప్రభావిత ప్రాంతాల్లో

### పర్యటించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి .

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 30 అక్టోబర్ 2025.పంట నష్టం అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు – ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. నర్సంపేట / నెక్కొండ 30 అక్టోబర్ 2025 రోజున ( గురువారం ) నర్సంపేట మియోజవర్గంలోని నెక్కొండ మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పర్యటించారు.తుఫాన్ ప్రభావంతో నిన్న ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో పంట నష్టం మరియు ఆస్తి నష్టం జరగడంతో బాధితులను కలిసి వారికి భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని అదే విధంగా పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను ఆదేశించారు. నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటామని అన్నారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో కార్తీక మాస మహా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయిబాబా వారి మందిరంలో గురువారం కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా జరిపే విధంగా దివంగత కురిచేటి పాండురంగారావు కుమారులు కురిచేటి రామచంద్రమూర్తి, కురిచేటి శ్రీనివాసరావు, వారి కుమార్తె ఉప్పల శారద అన్నదానం జరిపారు.ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు అన్నదానం దాత కురిచేటి శ్రీనివాసరావును శాలువాతో సత్కరించి బాబావారిచిత్రపటంఅందించారు.రెండువేల మంది భక్తులు బాబా వారి అన్నప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






## పహాడీశరీఫ్ పోలీస్‌స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం.

( ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 30:) పోలీస్ స్మారక దినోత్సవం సందర్భంగా పహాడీశరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ కాలనీలోని యువన్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.పోలీస్ శాఖ పనితీరు,పిటిషన్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ,వి.హెచ్.ఎఫ్ సెట్ వినియోగం గురించి విద్యార్థులకు వివరించారు.అలాగే సైబర్ మోసాలు,మత్తు పదార్థాల వ్యసనం,ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.ఎస్.హెచ్.ఓ పహాడీశరీఫ్



## ధర్మపురిలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

జగిత్యాల జిల్లా అక్టోబర్ 30 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణం లో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ రామ్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ఉదయ్ కుమార్ పోలీసులు డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్ సహకారంతో పాన్ షాపులు, కిరాణా షాపుల్లో రద్దీ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను గుర్తించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు కనిపించిన వెంటనే 100కు సమాచారం ఇవ్వాలని సీఐ రామ్ నరసింహ రెడ్డి సూచించారు. ఎస్ఐ ఉదయ్ కుమార్, రవీందర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్/30 ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వాలి.విజయవంతంగా ఎస్ఎఫ్ఐ బంద్ జరిగినది.జిల్లాసహాయ కార్యదర్శి మాదాసు అఖిల్ మణుగూరు : రాష్ట్రవ్యాప్త బందులో భాగంగా మణుగూరు లో బంద్ నిర్వహించడం జరిగినది.. విజయవంతంగా జరిగిందని జిల్లా సహాయ కార్యదర్శి మాదాసు అఖిల్ అన్నారు.ఇంటర్మీడియట్ ఇంజనీరింగ్ ఆల్ ప్రొఫెషనల్ డిగ్రీ పీజీ విద్యాసంస్థలు యూనివర్సిటీలు బంధు నిర్వహించడం జరిగింది.. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని, ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలి, సర్టిఫికెట్ ఇవ్వకుండా ఫీజులను డిమాండ్ చేసి వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని చేపట్టిన ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్త బంద్ మణుగూరు మండలంలో విజయవంతంగా చేయటం జరిగింది.సీఎం రేవంత్ రెడ్డి ఫీజులు అడిగితే విజిలెన్స్ దాడులు చేస్తామని, బెదిరింపులు చేయటం దుర్మార్గపు చర్య అని ఎస్ఎఫ్ఐ వ్యతిరేకిస్తుంది. రియంబర్స్మెంట్ అడిగితే విజిలెన్స్ దాడులు చేయడంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిగ్గుమాలిన చర్య భావిస్తున్నాం. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి తక్షణమే బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. ఇచ్చిన హామీలను పక్కనపెట్టి ప్రైవేట్ విద్యా సంస్థలపై విజిలెన్స్ దాడులు చేయడం దుర్మార్గమైన పరిస్థితి మన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి .పరిపాలనలో చూస్తున్నాం. కావున విద్యార్థులకు తక్షణమే స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఉద్యమాలు చేయటానికి సిద్ధపడుతుందని హెచ్చరిస్తున్నాం. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గు తెచ్చుకొని విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని బకాయిలు చెల్లించాలి అని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో మనోజ్ కుమార్. తేజ హర్ష .రోహిత్ .మోహన్ సాయి. సాయి అరుణ్.చరణ్.లక్ష్మీ నరసింహ. శివ,తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

– హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం





జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, డీసీపీ కరుణాకర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బి.వనజతో కలిసి రోడ్డు భద్రతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రమాదాలు అధికంగా జరిగే సుల్తానాబాద్, పెద్దపల్లి, బసంత్ నగర్, ఎన్‌టీపీసీ, గోదావరిఖని 1 టౌన్‌లలో గుర్తించిన 28 హాట్‌స్పాట్‌ల వద్ద 27 లక్షలతో ఎల్‌ఈడీ హైమాస్ లైట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బసంత్ నగర్‌లో మరో రెండు చోట్ల ఐదు లక్షలతో లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని పట్టణాల్లో 15 లక్షల రూపాయలతో కొత్త ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రోడ్లపై వాహనాల వేగం తగ్గించేందుకు స్ప్రింక్లర్లు ఏర్పాటు చేయాలని, రోడ్లపై పశువులను విడిచిపెట్టే వారి పట్ల 10 వేల రూపాయల జరిమానా విధించాలని సూచించారు. పెద్దపల్లి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు రోడ్డుల విస్తరణ, డివైడర్ల పునఃపరిశీలన, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్ స్ట్రిప్స్, రేడియం స్టిక్కర్లు, స్కూల్ జోన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హెల్మెట్ లేకుండా, ట్రిబుల్ రైడింగ్, మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర అలవాట్లపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆర్‌డీవో గంగయ్య, ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఏసీపీలు రమేష్, కృష్ణ, ట్రాఫిక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జనసమితి పోస్టర్ విడుదల..

### పాల్గొన్న జిల్లా కార్యదర్శి: పగడాల కరుణకర్ రెడ్డి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం మండలం కేంద్రం లో ప్రజా గొంతుక: న్యూస్ అక్టోబర్ /30 తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో గుఈరువారం నాడు జనసమితి మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్ రెడ్డి ఆద్వర్యంలో తెలంగాణ జన సమితి పార్టీ బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల కై సదస్సు నిర్వహిస్తున్న సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ, బీసీ లకు న్యాయ బద్దంగా ఇవ్వవలసిన రిజర్వేషన్ ఇవ్వకుండా అడ్డుకుంది కేంద్ర ప్రభుత్వమే అని ,అసెంబ్లీ లో తీర్మానం చేసి, రాష్ట్రపతి కి గవర్నర్ ఆమోదం కు పంపిన ఆమోదం తెలపాక పోవటంతో ఇది ముమ్మాటికి కేంద్రప్రభుత్వం కుట్ర అని అన్నారు. బీసీ రిజర్వేషన్ కై బీసీ ల తరుపున పోరాటం చెయ్యటానికి టి. జె .సి సిద్ధంగా ఉందని అందులోని బాగంగా తెలంగాణ జన సమితి పార్టీ నవంబర్ 1 .2025 బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ హైదరాబాద్ సదస్సులో అధిక సంఖ్యలో బి.సి సోదరులు పాల్గొని ఈ సదస్సు విజయవంతం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో



## అంబులెన్స్ లో పురుడు పోసిన 108 సిబ్బంది....

హ్యాట్సాఫ్ 108నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:30 నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం మోసంగి గ్రామంలో నిరసనమెట్ల కృపాదాసు అనే మహిళ పురిటి నొప్పులతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు 108 కి సమాచారం ఇచ్చారు సమాచారం అందుకున్న వెంటనే సిబ్బంది ఆ గ్రామానికి చేరుకొని పురిటినొప్పులతో బాధపడుతున్న ఆ భాధితురాలిని తీసుకు వెళ్తుండగా మార్గమధ్యంలో 108 సిబ్బంది ఈఎంటి సునీల్ కుమార్, పైలట్ రాజేష్ బాదితురాలికి మార్గమధ్యంలో ప్రసవం చేయడం జరిగింది ,మగ శిశువు జన్మించింది తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారు ఆపద సమయంలో 108 సేవలు మాకు చాలా దగ్గరగా ఉన్నాయని ఆనందిస్తూ కుటుంబ సభ్యులు 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు




## ఎనిమిదో సార్ రక్తదానం చేసిన చిన్నం గణేష్

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ విఎన్ఆర్ ఫంక్షన్ హాల్ మల్కాజ్గిరి జోన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి వాస్తవం సీనియర్ జర్నలిస్ట్, దేవేందర్ నగర్ ఫేస్ 2కాలనీసినియర్ సభ్యులు, యువకులు, కష్టం ఎక్కడున్నా తన కష్టంగా భావించే స్నేహశాలి చిన్నం గణేష్ పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని ఎనిమిదవ సారి రక్తదానం చేయడం జరిగినది .ఈ సందర్భంగా వాస్తవం రిపోర్టర్ గణేష్ మాట్లాడుతూ రక్తదానం చేయండి మరొకరికి జన్మనివ్వండి అని యువకులు సందేశాన్ని ఇచ్చాడు. కచ్చితంగా రక్తదానం చేయండి ముందు తరాలకు ఆదర్శంగా ఉండని అన్నారు. ఆయనతో పాటు దేవేందర్ నగర్ ఫేస్ 2కాలనీ సీనియర్ సభ్యులు బైరిగొండ మధు కూడా పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని రక్త దానం చేయడం జరిగినది. పోలీస్ సిబ్బంది రక్తదానం చేయడం పట్ల చిన్నం గణేష్ ను బైరిగొండ మధును అభినందించారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# రైతులకు అదనపు ట్రాన్స్వరం వెయ్యాలి

ఘనపూర్ లో పెద్ద చెరువు కట్ట దగ్గర ఎఇ,ఏడి స్పందించి అదనపు ట్రాన్స్వరం వెయ్యాలి.ఘనపూర్ గ్రామంలో కరెంట్ సమస్యలను పరిష్కరించాలని దళిత రైతుల ఆందోళన.నిరసనకు మద్దతు తెలిపిన పరిగి నియోజక వర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో దళితులు ఆందోళన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణపురం గ్రామ పరిధిలో పెద్ద చెరువుగట్టు దగ్గర గ్రామ పంచాయతీకి మోటారుకు ఒక కలెక్షన్ అదే ట్రాన్ఫార్మరం రైతులకు ఉంది.కావున అదనపు ట్రాన్ఫార్మరం మాకు ఇవ్వాలని దళితులందరూ ఆందోళన చేశారు.వీరి ఆందోళనకు పరిగి నియోజకవర్గ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మధు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓకే ట్రాన్ఫార్మరం దగ్గర ఓకే ట్రాన్స్ఫర్ దగ్గర 12 నుంచి 15 వరకు కలెక్షన్లు అయితున్నాయి.కరెంటు పోవడంతో ట్రాన్ఫార్మరం కాలిపోవడంతో తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయి.దయచేసి వెంటనే రైతులకు దళితులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాలయ్య,కృష్ణయ్య,కేశవులు, వెంకటయ్య,మొగులయ్య,నర్సింలు,మాసయ్య,తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



# తెలంగాణ బీసీ జేఏసీ కన్వీనర్‌గా డాక్టర్ గటిక విజయ్ కుమార్

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి తెలంగాణ బీసీ జేఏసీ కన్వీనర్‌గా డాక్టర్ గటిక విజయ్ కుమార్ నియమితులయ్యారు. ఈ నియామక పత్రాన్ని రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య హైదరాబాద్‌లోని అశోక హెూటల్‌లో జరిగిన బీసీ జేఏసీ సమావేశంలో అందజేశారు.ఈ బాధ్యతతో పెరిక కులానికి విశిష్ట గౌరవం లభించింది. రాష్ట్రవ్యాప్తంగా పెరిక బంధువులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సామాజిక ఉద్యమాలు, బీసీ హక్కుల సాధనలో ముందుండి పోరాడిన డాక్టర్ విజయ్ కుమార్ ఈ పదవికి సరైన వ్యక్తిగా భావిస్తూ నాయకులు, బంధువులు అభినందనలు తెలుపుతున్నారు.ఈ సందర్భంగా జరిగిన బీసీ జేఏసీ రాష్ట్ర సమావేశంలో, రాష్ట్రవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం, చట్టసభల్లో బీసీలకు సముచిత రిజర్వేషన్లు సాధించి రాజ్యాధికారంలో వాటా పొందడం లక్ష్యంగా ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పేరిక సంఘం మాజీ ఉప అధ్యక్షులు లోకాని రవీందర్ రాష్ట్ర అధ్యక్షుడు లు గా ఎన్నికైన డాక్టర్ విజయ్ కుమార్ అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కోరుకుంటున్నాను ఇంకా ఈ కార్యక్రమంలోరాష్ట్ర పెరిక సంఘం కోశాధికారి సందెల లింగం పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నేలవైన రహదారిని పట్టించుకోని అధికారులు





ప్రజా గొంతుక అక్టోబర్, 30, 2005.వరంగల్ అర్బన్ ప్రతినిధి :గ్రేటర్ వరంగల్ నగరంలోని 14వ డివిజన్ పరిధిలోని వెంకట సాయి కోల్డ్ స్టోరేజ్ ముందు రోడ్డు, గొర్రెకుంటకు పోవు మార్గం, ఏకశిలా జంక్షన్ నుండి ఏనుమాముల మార్కెట్ వైపు వెళ్లే దారిలో రోడ్డు అతలాకుతలమై, నాలుగు ఫీట్ల లోతులో రోడ్డు గుంతల పాలయింది. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు చాలా సంవత్సరాలుగా గుంతల మయంగా ఎప్పుడూ ఉంటుంది. ఈ రోడ్డు మరమ్మత్తులకు నోచుకోవడం లేదు. కోల్డ్ స్టోరేజ్ సంబంధించి హెవీ వాహనాల్లో లోడు వాహనాన్ని మించి భారీ లోడుతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ రోడ్డు పై ప్రయాణిస్తున్నా టూ వీలర్స్ వాహనదారులు, గుంతల, రాళ్ల రాళ్లదాటికి దాటికి అనేక మంది కింద పడిపోయి గాయాల పాలైనారు. గతంలో కూడా రాత్రివేళ సమయంలో ఆటోలో గర్భిణీ స్త్రీ ప్రసవ వేదనతో హాస్పటల్ పోవుటకు ఈ రోడ్డు మార్గంగా వెళుతూ కిందపడిపోయారు. స్కూలుకు వెళ్తున్న విద్యార్థులు సైతం ఇటు నుండి అటువైపు రోడ్డు దాటలేని పరిస్థితి నెలకొంది. సైడ్ డ్రైనేజీ లేక పూర్తిగా వర్షం నీటితో నిండిపోయి, వాహనదారులు ఈ రోడ్డు గుండా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. పాదాచారులు సైతం నడవలేని పరిస్థితి దాపురించింది, ఇంతటి ఘోరమైన పరిస్థితిని స్థానిక కార్పొరేటర్, అధికారులు పరిశీలించి, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ఈ రోడ్డు మరమ్మతులు చేయించి ప్రమాదాలు జరగకుండా నివారించాలని బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు మాటేటి బాలకృష్ణ డా.జన్ను కళ్యాణ్ చక్రవర్తి, జన్ను మల్లయ్య రాజేందర్, రామకృష్ణ, డిమాండ్ చేస్తున్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో జోరుగా ప్రచారం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం.పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో షేక్‌పేట్ డివిజన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్‌పేట్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా పరిగి ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షులుగా విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగిందని అన్నారు.స్థానిక కాంగ్రెస్ నాయకులు,పరిగి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాదయాత్ర,ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రజలతో ముఖాముఖీగా మాట్లాడి,ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలను వివరించారు.కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి,హైదరాబాద్ అభివృద్ధికి బలం చేకూర్చాలని ప్రజలను ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,కార్యదర్శి గోపాల్ నాయక్,మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# దేవలమ్మ నాగవరం చెరువు అలుగు వరదను పరిశీలించిన అధికారులు

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండల వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని ప్రతి చెరువు అలుగు పోస్తున్నాయి. దేవలమ్మ నాగవరం చెరువు గత 20 రోజులుగా అలుగు పోయడం జరుగుతుంది.రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా నాగవరం చెరువు అలుగు ఉదృతంగా కావడం వల్ల పీపుల్ పహాడ్,దేవలమ్మ నాగవరం గ్రామాల మధ్యన ఉన్న కాలువ ద్వారా తంగడపల్లి చెరువుకు నీరు పోవడం జరుగుతుంది.ఇదే క్రమంలో పీపుల్ పహాడ్,దేవలమ్మ నాగారం గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.దీన్ని చౌటుప్పల్ ఎంపీడీవో సందీప్ కుమార్,ఎంపివో అంజిరెడ్డి పరిశీలించారు. ఎంపీడీవో సందీప్ కుమార్ మాట్లాడుతూ నాగవరం, పీపుల్ పహాడ్ గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఉధృతంగా ప్రవహిస్తున్న నీటి లో ప్రయాణం చేయకూడదని చాలా జాగ్రత్తగా ఉండాలని ప్రజలను అప్రమత్తం చేశారు.గ్రామపంచాయతీ సిబ్బందిని అక్కడ 24 గంటలు పర్యవేక్షణ చేయవలసిందిగా ఆదేశాలు చేశారు.ఎటువంటి ప్రమాదాలు జరుగకుండ పర్యవేక్షణ చేయవలసిందిగా గ్రామ పంచాయతీ అధికారులకు సూచించారు.వారి వెంట దేవలమ్మ నాగవరం గ్రామపంచాయతీ కార్యదర్శి పద్మజ పీపుల్ పహాడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి గీత,కారోబార్ చింతకింది రమేష్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో తుఫానుతో దెబ్బ తిన్న ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే బాలు నాయక్





ప్రజా గొంతుక అక్టోబర్ 30 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ నియోజకవర్గం లో ఎమ్మెల్యే బాలు నాయక్ అధికారులతో కలిసి గురువారము సుడిగాలీ పర్యటన చేశారు. మొంథా తుఫాన్ తో దెబ్బ తిన్న మండలాలు,గ్రామాలలో ను పర్యటించి ప్రజలను నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దేవరకొండ ఆర్డిఓ ఎమ్మెల్యేకార్యాలయంలో ఎమ్మెల్యే ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వర్షాల వల్ల ముప్పున గురైన ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందుల గురికాకుండా తక్షణమే సహకరిలు చేపట్టాలని బాధితులకు అవసరమైన ఆహారం త్రాగనీరు వైద్య సదుపాయాలు అందేలా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. బాధితులకు నష్టపరిహారం చెల్లించడానికి అవసరమైన చర్యలను త్వరగా పూజ చేయాలని ఆయన అధికారులను కోరారు. మోపు కారణంగా దెబ్బతిన్న రోడ్లు కల్వర్టులు వంతలను గుర్తించి శాశ్వత పరిష్కార మార్గాలను రూపొందించాలని విజేత సరఫరా ఎక్కడ నిలిచిపోకుండా విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి రైతులకు తగిన పరిహారం అందేలా సెలక్ట్ తీసుకోవాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన మొత్తం నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి జిల్లాలకు పంపాలని వర్షాల కారణంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను వేగవంతంగా గుర్తించి తక్షణ సహాయం అందించే విధంగా సరైన తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే బాలునాయక్ సూచించారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయని జమున మాధవరెడ్డి ముక్కామల వెంకటయ్య గౌడ్ ఆర్డీవో రమణారెడ్డి వివిధ శాఖల ఉన్న తా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 1న తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో జరిగే

# 42% బిసి రిజర్వేషన్ సదస్సును జయప్రదం చేయండి



కామారెడ్డి. ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్ తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 1 తారీఖున జరిగే బిసి 42% రిజర్వేషన్ హక్కుల సాధనకై బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తలపెట్టిన సదస్సును కామారెడ్డిజిల్లా లో ఉన్నటువంటి బీసీ సంఘాలు, మేధావులు మరియు తెలంగాణ జన సమితి నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ కామారెడ్డిజిల్లా అధ్యక్షులు సందర్భంగా జిల్లా అధ్యక్షులుకుంభాల లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతిపాదించిన ప్రజాస్వామ్యం ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం కానీ మెజారిటీగా ఉన్న వర్గాలు సామాజిక ఆర్థిక రంగాలలో పేర్కొని పోయిన అసమానతల కారణంగా ఇప్పటికీ చట్టసభల్లో పాలనలో న్యాయ సమ్మతమైన ప్రాతినిధ్యాన్ని పొందలేకపోయాయి ఈ అన్యాయాన్ని సరిదిద్దే బాధ్యతను రాజ్యాంగం పాలకులపై ఉంచింది, భారతదేశంలోని నిచ్చెన మెట్ల కుల వ్యవస్థ చాలా మందిని విద్యా ఆర్థిక రాజకీయ నుండి దూరం చేసింది ఆ వెనుకబడిన వర్గాలకు సామాజిక రాజకీయ రంగాలలో భాగస్వామ్యం కల్పించే మార్గమే రిజర్వేషన్లు ఇది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కు ఆర్టికల్ 15 ( 4),16(4) లు సామాజిక న్యాయం కోసం ఇచ్చిన ముఖ్యమైన సాధనాలు, రాజ్యాంగ ప్రక్రియ ద్వారానే రిజర్వేషన్ల పెంపు సాధ్యమని విశ్వసించే అన్ని పార్టీలు ప్రజా సంఘాలు ప్రజలు ఐక్యంగా కేంద్రంపై ఉత్తిరి తేవాలి కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేసి ఈ ఐక్యతను కాపాడే బాధ్యత వహించాలి సామాజిక తెలంగాణ నిర్మాణంలో బీసీ రిజర్వేషన్లు ఒక కీలక అడుగు ఈ నేపథ్యంలో తెలంగాణ జన సమితి నిర్వహిస్తున్న ఈ సదస్సులో పాల్గొని ఉద్యమాన్ని బలపరచవలసిందిగా కోరుతున్నాం మాట్లాడుతూ దశాబ్దాలపాటు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటం కేవలం భౌగోళిక రాష్ట్రం కోసం మాత్రమే కాదు స్వరాష్ట్రం ఏర్పడితే సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వాన్ని అందించగల సామాజిక తెలంగాణ నిర్మాణానికి పునాది పడుతుందని ఆశించినం వలసాధిపత్య పాలకుల నుండి విముక్తి పొందిన తరువాత సపరిపాలనలో ప్రతి ఒక్కరికి విద్యా ఉద్యోగ రాజకీయ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని భావించినం స్థానికంగా బిజెపి నాయకులు మేము బిల్లుకు మద్దతు చూస్తున్నాం అంటారు కానీ కేంద్రంలో మాత్రం రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్లో జోడించడానికి పార్లమెంట్లో బిల్లు ప్రవేశ పెట్టడం లేదు ఈ దొంగ వైఖరిని విడిచి పార్లమెంట్లో బిల్లును ఆమోదింప చేయటం వారి బాధ్యత అని మేము వారికి తెలియజేస్తూ 42% బీసీ రిజర్వేషన్ల సాధనకై జరిగే సదస్సును బీసీ సంఘాలు మేధావులు అందరూ కూడా ఈ సదస్సును జయప్రదం చేయవలసిందిగా తెలంగాణ జన సమితి పార్టీ కామారెడ్డి జిల్లా కమిటీ తరపున కోరుకుంటున్నాం, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జడలరజనీకాంత్ యువజన నాయకుడు సంజీవ్ ఉపాధ్యక్షుడుపూల్ సింగ్ రాజు మొదలగున వారు పాల్గొన్నారు.



# శిశు విక్రయాలు చట్ట విరుద్ధం సూపర్వైజర్ యశోద.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ సెక్టర్‌పరిధిలోని గర్భిణీలు, బాలింతలు లింగ వివక్ష శిశు విక్రయాలపై ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కల్పించారు. ఆడపిల్లలను విక్రయిస్తే చట్టపరంగా తల్లిదండ్రులపై, మధ్యవర్తులపై కఠిన చర్యలు ఉంటాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద హెచ్చరించారు. కార్యక్రమంలో డీటీ నిర్మలాదేవి ,పంచాయతీ సెక్రెటరీ యూసుఫ్, విమలాదేవి పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శుక్రవారం31అక్టోబర్2025



# వీరశైవ లింగయత్ రాష్ట్ర కన్వీనర్ గా డాక్టర్ వెన్న ఈశ్వరప్ప

గండీడ్ అక్టోబర్ 29 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం అశోక్ హోటల్ లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ వీరశైవ లింగాయత్ రాష్ట్ర కన్వీనర్ గా డా. వెన్న ఈశ్వరప్ప. రాజ్యసభ సభ్యుడు.ఆర్ కృష్ణయ్య చేతులమీదుగా మీదుగా పత్రం అందజేశారు.బిసి జేఏసీ ఆధ్వర్యంలో 80 బీసీ కుల సంఘాలు 35 బిసి సంఘాల సమావేశంజరిగింది.బీసీ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం నాడు 80 బీసీ కుల సంఘాలు 35 బీసీ సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జేఏసీ ప్రతిష్ట నిర్మాణానికి భవిష్యత్తు ఉద్యమ కార్యక్రమాలకు నిర్ణయం తీసుకోవడం జరిగింది.కన్వీనర్లు ఒక్కొక్కరికి ఒక బాధితులు ఇచ్చి జిల్లా కమిటీలు ఎంపిక చేస్తారు, ప్రతి కులానికి ఒక కన్వీనర్ లేదా కో కన్వీనర్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందితెలంగాణ బందుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు భవిష్యత్తులో కూడా రాజ్యాంగబద్ధమైన హక్కులు సాధించేవరకు మద్దతు ఇవ్వాలని కమిటీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. మొన్నటి బందు చారిత్రాత్మకం అన్ని పార్టీలు అన్ని వర్గాల మొత్తం మద్దతు ఇచ్చారు.గతంలో ఎప్పుడు ఇంత చారిత్రాత్మకంగా బందు జరగలేదు, బందు తీవ్రతను చూసి ప్రభుత్వం కళ్ళు తెరవాలని కృష్ణయ్య కోరారు.స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం చట్టపరంగా ఇవ్వాలని కమిటీడిమాండ్చేసిందిపార్టీపరంగాఎట్టిపరిస్థితులలోఅంగీకరించబోమని

# వాన జోరు::వరద హోరు. మత్తడి దూకుతున్నగాగిళ్ళాపూర్ పెద్దచెరువు

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:30:: మద్దూరు న్యూస్::సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిళ్ళాపూర్ గ్రామ పెద్ద చెరువు బుధవారం నాడు కురిసిన భారీ వర్షానికి ఒక్కసారిగా మత్తడి దూకి ఉధృతంగా ఉప్పొంగి పారుతుండడంతో, సమీప చుట్టుప్రక్కల గ్రామాలకు వెళ్లాల్సిన ప్రయాణికుల రాకపోకలు నిలిచిపోయాయి. వ్యవసాయ పనుల నిమిత్తం బావుల వద్దకు పనులకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న చేర్యాల పట్టణ సీఐ శ్రీను మరియు మండల స్థానిక ఎస్సై షేక్ మహబూబ్ పోలీస్ సిబ్బందితో వెంటనే అక్కడికి చేరుకొని, గురువారం ఉదయం, రోడ్డుకి ఇరువైపులా అడ్డంగా ట్రాక్టర్లను స్థిరపరిచారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు మరియు ప్రయాణికులకు తగు సూచనలు సూచించారు. మత్స్యకారులు, శ్రామికులు, గొర్రెలకాపరులు, గీతా కార్మికులు, గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వాహనదారులు అత్యవసరం అయితే తప్ప ప్రయాణం చెయ్యకుడదని, ప్రజలు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, చెరువులు వంటి ప్రదేశాలకు వెళ్లకుండా పలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.







# బాలుని చికిత్సకు విరాళాలు అందజేసిన దాతలు




జగిత్యాల జిల్లా అక్టోబర్ 30 ప్రజా గొంతుక న్యూస్జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామానికి చెందిన అల్లాడి ప్రభాకర్, అనురాధల కుమారుడు రుద్రాంన్ష్ అనే బాలుడు కొన్ని నెలల క్రితం నుండి బోన్ మ్యారో వ్యాధితో బాధపడు తున్నాడు. వైద్యానికి లక్షల్లో ఖర్చు చేయాల్సి ఉండగా తల్లిదండ్రులు నిరుపేదలు అవడంతో వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతున్నారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి ఈ నెల 4 న ఫేస్ బుక్ లో పోస్ట్ చేసి సాయం అందించాలని కోరాడు. ఫేస్ బుక్ పోస్టుకు స్పందించిన ఎన్నారైలు,ఇతర దాతలు వారి బ్యాంకు ఖాతాకు 1.61 లక్షలు పంపించారు. వాటిలో కొంత మొత్తాన్ని గురువారం జగిత్యాల సిఐ కరుణాకర్,ఎస్సై రవికిరణ్ చేతుల మీదుగా పంపిణీ చేయించాడు. మిగతాది రుద్రాంన్ష్ తల్లి బ్యాంకు ఖాతాలో నిల్వ ఉంచారు. ప్రభుత్వం సైతం స్పందించి రుద్రాంన్ష్ బాలుడి వైద్యానికి సహాయం అందించాలని రమేష్ కోరాడు. ఫేస్ బుక్ పోస్టుకు స్పందించిన ఎన్నారైలు,ఇతర దాతలకు రుద్రాంన్ష్ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# పారదర్శకంగా విచారణ జరిపించండి

-నిజానిజాలు ప్రజలకు తెలియజేయండి,నిజమని తెలిస్తే దానికి కారణమైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోండి-రెండు కోట్ల స్కాం పై విచారణకు వచ్చిన డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డి ఎం ఈ కమిటీ సభ్యులను కోరిన %ట%9ప్లస్ న్యూస్ ఛానల్ సీఈవో,మహాజన జర్నలిస్టు ప్రోగ్రాం ఎంజేఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా రమేష్ బాబు ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో రెండు కోట్ల స్కాం జరిగినట్టు నిన్న ఓ సామాజిక మధ్యమం లో వెలువడిన విషయం అందరికీ తెలిసిందే అయితే దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డి ఎం ఈ ముగ్గురు డాక్టర్స్ తో ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కమిటీలో 1) డాక్టర్ బి నాగేందర్ సూపర్డెంట్ ఆఫ్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ మహేశ్వరం.2) డాక్టర్ శంకర్ వెంకటేష్ ప్రొఫెసర్ ఆఫ్ మైక్రో బయాలజీ ఉస్మానియా మెడికల్ కాలేజ్ హైదరాబాద్. 3) డాక్టర్ బి నీలవేణి ప్రొఫెసర్ ఆఫ్ ఎండోక్రనాలజీ ఉస్మానియా మెడికల్ కాలేజ్ /ఉస్మానియా జనరల్ హాస్పిటల్ హైదరాబాద్ ఉన్నారు. వారు ఈరోజు విచారణ నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి రావడం జరిగింది వారిని విజయం ఆసుపత్రిలో కాన్ఫరెన్స్ హాల్లో కలుసుకున్న %ట%9 ప్లస్ న్యూస్ ఛానల్ సీఈఓ, మహాజన జర్నలిస్టు ఫోరం ఎం జె ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా రమేష్ బాబు వారితో""2020బి 24 అదే కాలంలో ఎంజీఎం లో చాలా ఆర్థిక నేరాలు జరిగాయని ముఖ్యంగా గతంలో ఎంజీఎం హాస్పిటల్ సూపరిండెంట్ గా పనిచేసిన డాక్టర్ చంద్రశేఖర్ మరియు ఆయన హయాంలోనే ఇదే హాస్పటల్లో పనిచేసిన బసవరాజు కిరణ్ లు పేపర్ మరియు ప్రింటింగ్ కి సంబంధించిన పరికరాలు మాత్రమే కొనుగోలు చేయకుండా లెక్కల్లో చూపకుండా ఫర్నిచర్ మరియు వగైరా వగైరా వస్తువులు కొనుగోలు చేశారని అప్పట్లో వీటిపై బాగానే ఆరోపణలు వచ్చాయని మరియు ఇప్పుడు కూడా ఆరోగ్యశ్రీ నిధులు దీనికోసం మాత్రమే ఖర్చు పెట్టకుండా ఆ సొమ్ముతో మందులు మరియు సర్జికల్ సంబంధించిన వస్తువులు అలాగే మిగతా ఖర్చులు బిల్లులు లేకుండా మరియు రికార్డులలో రాయకుండా దుర్వినియోగం చేశారని ఆరోపణలు వస్తున్నాయని గౌరవ కమిటీ సభ్యులైన మీరు వీటిపై తగిన పారదర్శకమైన విచారణ జరిపించి ప్రజలకు తెలియజేయాలని ఒకవేళ ఇది నిజంగానే జరిగిందని తేలితే దీనికి కారణమైన మరియు ఆర్థిక నేరం చేసిన వారు ఎవరైనా వారిని చట్ట ప్రకారం శిక్షించాలని""" జిల్లా రమేష్ బాబు వారిని కోరారు.




# 'శ్రేష్ఠ' మైన భవిష్యత్తుకు ప్రవేశాలు.

ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మద్రిగూడ. మద్రిగూడ భారతదేశంలో ఆర్థికంగా వెనకబడిన ఎస్సీ విద్యార్థులకు చేయూతనివ్వడం కోసం కేంద్ర ప్రభుత్వం శ్రేష్ఠ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహిస్తోంది. సి బి ఎస్ ఈ అనుబంధ రెసిడెన్షియల్ పాఠశాలలో 9,11 తరగతుల కోసం శ్రేష్ఠ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ద్వారా 2025 ప్రవేశ పరీక్షను నిర్వహిస్తోంది. ఇండియావ్యాప్తంగా ప్రతి సంవత్సరం 3000 మంది విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్నారు. ఎంపికైన విద్యార్థులకు మెరిట్ ఆధారంగా భారతదేశవ్యాప్తంగా ఏ రాష్ట్రంలోనైనా సెంట్రల్ సిలబస్ తో పాటు పాఠశాల ఫీజులు ,రూమ్ చార్జీలు ,మెస్ చార్జీలు అంతా ప్రభుత్వమే భరిస్తుంది. ప్రస్తుతం 8వ తరగతి, పదవ తరగతి చదువుతున్న ఎస్సీ విద్యార్థుల పరీక్షకు అర్హులు. ఆఫ్ లైన్ ఆబ్జెక్టివ్ పద్ధతిలో జరిగే ఈ పరీక్షా విధానం మూడు గంటలు ఉంటుంది. మొత్తం ఆబ్జెక్టివ్ టైప్ లో 100 ప్రశ్నలుంటాయి. ఒక్కొక్క ప్రశ్నకు నాలుగు మార్కులు చొప్పున 400 మార్కులు ఉంటుంది. పరీక్షా విధానం ఆంగ్లం, హిందీ భాషలో ఉంటుంది. గణితం, సైన్స్, సోషల్ సైన్స్, జనరల్ అవేర్నెస్, ప్రస్తుతం వారు చదువుతున్న ఎన్ సి ఈఆర్టీ పుస్తకాలపై లోతుగా అధ్యయనం చేయాలని పలువురు సూచిస్తున్నారు. ఈరోజు సాయంత్రం ఐదు గంటల లోపు ఆన్లైన్ %ఒఒ.%ట.ఖ.అఅ, వఅఖఎం.%ట.అఐ.అఅ% దరఖాస్తు పూర్తి చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ నెలలో శ్రేష్ఠ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహిస్తారు. ఇండియావ్యాప్తంగా ఉన్న శ్రేష్ఠ స్కీం తెలంగాణ రాష్ట్రంలో లేకపోవడం దురదృష్టకరం. సీబీఎస్సీ టాప్ టెన్ రెసిడెన్షియల్ స్కూల్ తెలంగాణలో ఉన్న ఈ పథకం అమలు కావట్లేదంటే రాష్ట్ర ప్రభుత్వం లోపం స్పష్టంగా కనిపిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా ఎస్సీ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరడానికి శ్రేష్ఠ పథకం ఒక బెస్ట్ ఛాయిస్ అని చెప్పొచ్చు.






# పేదింటి ఆడపడుచు వివాహానికి బీఆర్ఎస్ నాయకుల ఆర్థిక సహాయం

కేశంపేట, అక్టోబర్ 30 (ప్రజా గొంతుక):పేద కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు అండగా నిలిచారు. మండలంలోని తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన కటికె ఈశ్వరబాయి%-%ఇషుబాబు దంపతుల కుమార్తె లక్ష్మీ బాయి వివాహం నేడు ఘనంగా జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్ రూ.5,000, గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రూ.7,000 ం మొత్తం రూ.12,000 నగదును పెళ్లికూతురు తల్లిదండ్రులకు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ం "పేద కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత. వివాహాల వంటి సందర్భాల్లో పార్టీ శ్రేణులు సహకారం అందించడం హర్షణీయమైన విషయం" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సావిత్రి బాలరాజు గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రాం రెడ్డి, గోస్కె నర్సింలు, ఆంజనేయులు, నాగిళ్ల బాలయ్య, యాదగిరి, లక్ష్మయ్య, లాలమోని నర్సింలు, చెంద్రయ్య, శ్రీనివాస గౌడ్, జానాయ నాయక్, హనుమంతు, కసబ్ యాదగిరితో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

## సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం తుఫాను వల్ల నష్టపోయిన పత్తి వరి రైతులను ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో బచ్చన్నపేట మండలంలోని పలు గ్రామాలలో సిపిఎం బృందం పత్తి, వరి ఐకెపి సెంటర్లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని పత్తి పూర్తిగా తడిసి తీయలేని పరిస్థితి ఏర్పడిందని , కోతకొచ్చిన వరి పూర్తిగా నేలకొరిగిందని ఐకెపి సెంటర్లలో రైతులు పోసినటువంటి వరి ధాన్యం పూర్తిగా తడిసి ముద్దయిందని ఐకెపి సెంటర్లో తడిసిన ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వ అధికారులు కొనుగోలు చేయాలని వారికి తగినటువంటి వరి ధాన్యం సంచులను వెంటనే అధికారులు అందించి కొనుగోలు చేయాలని కోరారు. నేలకొరిగిన పంటలను వ్యవసాయ అధికారులు సందర్శించి అంచనా వేసి తగిన నష్టపరిహారం అందించాలన్నారు. వరి పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని లేనిచో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ సందర్భం కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తాడెం రాములు, మినలాపురం ఎల్లయ్య, బైరగోని బలరాములు ,రామగళ్ల అశోక్, గంగరబోయిన సమ్మయ్య, బోడపట్ల బాలరాజు ,ఎడబోయిన రవీందర్ రెడ్డి, ఇమ్మడి బుచ్చిరెడ్డి, ఆరూజు రాములు, తదితరులు పాల్గొన్నారు.